UNIVERSAL LIBRARY
OU_204706
UNIVERSAL LIBRARY

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము సంఖ్య. ౧౯.

శ్రీరస్తు.

# మన్నారుదాసవిలాసనాటకము.

(ప్రాకృతనాటకమనంబడు)

యక్షగానము.

రంగాజమ్మకృతము



(పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము.)


చెన్నపురము.

బ్రిటిష్ మాడల్ ముద్రాక్షరశాలలో ముద్రింపంబడి

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ

బ్రకటింపంబడియెను.

౧౯౨౨.

వెల, రూ. ౦౹౹౦.

# మన్నారుదాసవిలాసనాటకము.

—: పీఠిక :—

ఈనాటకమును రంగాజమ్మ యను స్త్రీ రచియించెను. ఇందుఁ గథానాయకుఁడు తంజాపురీనాయకుఁ డగు విజయరాఘవనాయకుఁడు. ఈయన విజయవిలాసాదికృతిపతి కర్తయు, వాల్మీకిచరిత్రాదికృతికర్తయు నైన రఘునాథనాయకుని కొమారుఁడు. మన్నారుకోవెలలో వెంచేసియున్న శ్రీరాజగోపాలస్వామి రఘునాథనాయకుని యిష్టదైవము. ఈదేవునకు మన్నారుస్వామి యను పేరుగూడఁ గలదు. మన్నారుస్వామి ప్రసాదముచేఁ బుట్టుటవలన నీతనికి మన్నారుదాసుఁ డను బిరుదము కలిగెను. ఈయనయే తంజాపురరాజ్యము నేలిన యాంధ్రరాజులలోఁ గడపటివాఁ డని చెప్పవచ్చును. ఈతఁడు మధురాపురరాజగు చొక్కనాథనాయకునితో యుద్ధముచేసి క్రీ. 1674 సంవత్సరప్రాంతమందు నిహతుఁడయ్యెను. మఱి రెండేండ్లకు శివాజీ తమ్ముఁడైన ఎకోజీ (వెంకాజీ) యీదేశము నాక్రమించి దక్షిణదేశమందు మహారాష్ట్రరాజ్యమును స్థాపించెను. విజయరాఘవనాయకుఁడు క్రీ. 1633 సంవత్సరమందుఁ బట్టాభిషిక్తుఁడైనట్లును జనిపోవునప్పటికి 80 సంవత్సరములవయసుగలవాఁడైనట్లును గ్రంథాంతరములవలనఁ దెలియుచున్నది. ఈనాటకము క్రీ. 1660 ప్రాంతమందుఁ బుట్టియుండెనేమో.

రంగాజమ్మ మన్నారుదాసవిలాసము, ఉషాపరిణయము నను రెండు ప్రబంధములుగూడ రచించెను. ఆకాలమందుఁ దంజాపురాస్థానకవులలోఁ బెక్కండ్రు స్త్రీలుగూడ నుండిరి. చంపకవల్లి, కస్తూరి, అంబుజవల్లి, శశిరేఖ, మోహనమూర్తి, కృష్ణాజి, అలమేలు, సీత, మదనరేఖ, మొదలగు పేళ్ళు గ్రంథాంతరములందుఁ గాన్పించుచున్నవి. వీరందఱు నాయారాజుల యుంపుడుకత్తెలై యుందురని యూహింపఁదగి యున్నది.

రఘునాథనాయకుఁడు విద్వత్కవి. పెక్కుగ్రంథములు రచించెను. విజయరాఘవనాయకుఁడు గూడ రఘునాథాభ్యుదయాది గ్రంథములు కొన్ని రచియించినట్లును, విద్యావినోది యైనట్లును గనుపట్టుచున్నది.

ఆకాలమందు యక్షగాననాటకము లనేకములు పుట్టినవి. సర్ఫోజీసరస్వతీమహాలులో "ప్రాకృత తెలుగులిపి నాటకాలు" అను శీర్షికక్రింద 247 గ్రంథము లుదాహరింపఁబడినవి. వీనిలోఁ బెక్కులు తెనుఁగు నాటకములే. విజయరాఘవకృత రఘునాథాభ్యుదయము, కామరుసు వేంకటపతి సోమయాజి రచిత విజయరాఘవచంద్రికావిహారము, కోనేటి దీక్షితవిరచిత విజయరాఘవకల్యాణము మొదలగు తెనుఁగు నాటకములును, యజ్ఞనారాయణదీక్షితోక్త రఘునాథవిలాసాది సంస్కృతనాటకములును గలవు.

సంస్కృతనాటకములఁ బోలిన పద్యగద్యాత్మకాంధ్రనాటకము లిటీవల వెలసినవి, గాని, పూర్వము తెలుగునాటకము లన్నియు యక్షగాన రూపములుగా నేయున్నవి. ఈదేశమందుఁ బూర్వకాలమునఁ బ్రదర్శింపఁబడుచుండిన పారిజాతాపహరణనాటకము, ప్రహ్లాదనాటకము మొదలైన వీథినాటకము లిట్టివే. తంజావూరినాటకములు గూడ నీరీతివే. రాజభవనమందు నాట్యరంగ మొకటి యుండినట్లును నందీనాటకము లప్పుడప్పుడు ప్రదర్శింపఁబడుచుండినట్లును గనఁబడుచున్నది. రఘునాథాభ్యుదయనాటకము రఘునాథనాయకుని యెదుట నాడఁబడినదఁట.

ఈనాటకముల కవిత్వము ద్విపదలు, పద్యములు, వచనములు నను మూఁడువిధములుగా నుండును. వీనిశైలి ప్రబంధశైలికంటెఁ దేలిక. వీనియందు దేశీయవేషభాషలు నాచారవ్యవహారములును సందర్భోచితముగా వర్ణింపఁబడినవి. హాస్యరస మొక్కటి విశేషము.

ఈనాటకమునందు లక్షణవిరుద్ధములగు ప్రయోగములు కొన్ని గలవు. అవి తఱచుగా హాస్యరసప్రధానము లగువచనభాగములందే యున్నవి. ఇది ప్రౌఢకావ్యములలో నెన్నఁదగినది కాకపోయినను దేశచరిత్రపరిశోధనకును భాషాచరిత్రపరిశోధనకు నుపయోగించును గావునను స్త్రీకవిత్వ మగుటచేతను బండితాదరము నొందకపోదని నమ్ముచున్నారము.

జ. రామయ్య.

# మన్నారుదాసవిలాస నాటకము.

## యక్షగానము.

సీ. హేమాబ్జనాయికాహృదయాంబుజాదిత్యుఁ దుర్వారదైత్యవీరగర్వభంగ
దీనజనావనదీక్షాప్రదాత్ర నారదసమానసపారిజాత
శ్రీమన్మునీంద్రసేవితపదయుగళ సుకుమారస్వభావ శ్యామలాంగ
గాండీవకోదండపాండవసాహాయ్యదీక్ష సజ్జనాభీష్టసంపదుపేత
కంసనృపవైరి కాళీయగర్వహర, ముష్టికచాణూరశిరోధి
కనకవసనవాస కమనీయ సుకరకవాస, బాల వినుతింతు రాజగోపాల నిన్ను.

దండకము: — శ్రీమదఖండవిం. దేంట రాహృదయాంబుజావాసకళ్యాణకరుణాసంతతా
స్వాదనముళింక బృందారకసందోహసంస్తూయమాన సౌందర్యగాంభీర్యాదిగుణ
బృంద నిష్కళంకముక్తినిక్షిప్తభక్తశ్రేష్ఠముక్తికదాయక నృశంసకంసాసుర
దురాగతశోషక నిరాసపరాక్రమసింహ అమోఘదివ్యమేఘవాహనవిగ్రహ
అమోఘకృతవిజయరాఘవనృసింహ రంగనాయకగోపాలవాల రాజగోపాల
పరాకునవ్వులు.

వా. అని మఱియు నేమని కొనియాడుచున్నారు.

ద్వి. శ్రీరాజమన్నారు సీతాధారా, నారీమనోహారు నవనీతచోరు
వేదోద్ధరణమున వెలసినవాని, మేదినీధరము మోచినవాని
అల హిరణ్యాక్షు నుక్కణంచినవానిఁ, జెలఁగి ప్రహ్లాదు రక్షించినవానిఁ
గుతల మొక్కఁడుగునఁ గొలిచినవాని, క్షితిపతులందఱఁ జెండాడువానిఁ
గపులచే సేతువు గట్టినవాని, నసురుల బ్రహ్మాండములు భంజించువానిఁ
బుడమిఁ బ్రబుద్ధమునఁ బాలుపొందువానిఁ, గడిమి ప్రత్యర్థుల బలంబు ఖండించువాని
రహి నవతారము లొందువాని, మహిమీన మదమును బట్టి మర్దించువానిఁ
బదియాఱు వేవురపడఁతులఁ దెచ్చి, ముదమున వరియించి మురువొందువాని
వైరుల్ని మొదలైనవనితలలోన, నాదరంబునఁ జెంగట నేలువాని
విజయుసారథి యనువిఖ్యాతివాని, విజయరాఘవుపీట వెలసినవానిఁ
దాత్పర్యమున మదిఁ దలఁచి ప్రార్థించి, తత్పట్టమహిషియై తనరినదేవి
సుజనకల్పకవల్లి సుమతీమతల్లి, నజుఁ గన్నతల్లి హేమాంబుజవల్లి
సన్నుతిచేసి విష్వక్సేనుఁ గొల్చి, సన్నద్ధ భాగవతాళిఁ బ్రస్తుతిచేసి

ప్రాచేతసపరాశరవ్యాసముఖ్యు, లాదింతనకవీంద్రాదులఁ బొగడి
పరమతంబు లడంచి పరఁగు కుమారి, తిరుమలతాతార్యదేశికుఁ దలఁచి
రామానుజాచార్యు రహి సన్నుతించి, ధీమంతు వేదాంతదేశికు నెంచి
మఘవసమానుఁడై మహిఁ గీర్తిఁగాంచు, రఘునాథమేదినీరమణు సేవించి
ధరణివర్ధిల్లు శతక్రతుయాజి, పరమ చతుర్వేది పరతత్త్వవేది
నిరుపమానైకపత్నీవ్రతగరిమ, మారువొందు శ్రీనివాసార్యు సేవించి
యాధునికకవుల నాదరింపుచును, సాధునికరములు సన్నుతిసేయ
నతులితభావరసాలంకృతులను, కృతిఁ బూనుదును జమత్కృతి మీఱఁ జగతి.

వా. అని తనవిశిష్టాభీష్టదేవతలను సేవించి పరతత్త్వనిరతులైనపరమభాగవతుల సంభావించి సత్కవుల నభినందించి దుష్కవుల వినిందించి యుషాపరిణయ మన్నారుదాసవిలాసప్రముఖప్రబంధనిబంధనచాతుర్యధుర్యయై మెచ్చుగా నచ్యుతవిజయరాఘవ సార్వభౌమధర్మపత్నియై రంగుమీఱు రంగాజమ్మ శృంగారకరుణహాస్యశాంతాదిరసంబులు పొదల మృదులమధురోచిత వచన రచనల నందంబుగా సందర్భింప వన్నెమీఱు మన్నారుదాసనామక నాటకరాజంబునకుఁ గథాసంవిధానం బెట్టులనెను.

ద్వి. శ్రీరమ్యసహ్యజాసింధుతీరమున, నారికేళరసాలనారంగసాల
తాలతమాలహింతాలతక్కోలల, బాలరసాలచంపకవకుళాది
తరుపరంపరల నెంతయుఁ గనుపట్టి, సురుచిరంబైనట్టి చోళదేశమున
నమరావతీపురి నతిశయింపుచును, నమరుతంజానగరాధిరాజ్యంబు
అవనికిఁ జక్రవాలాద్రియనంగ, నవు రౌర విలసిల్లు నావీటికోట
ఆయద్రిశిఖరంబులౌనివియనఁగ, నేయెడఁ గొమ్మలు హెచ్చుగ వెలయుఁ
గులశైలములమించు కొత్తళంబులును, నలరు నత్తుంగము లౌనలంగములు
హరిచక్రరూపంబు లౌపరింగులును, సురగిరి మించు భాసురగోపురములఁ
గన్నులపండువు గావించు నచట, నున్నతోన్నతములై యొప్పుసౌధములు
సతతంబుఁ జరియించు సరసిజాప్తునకుఁ, బ్రతిలేని చలువచప్పరములై మించు
మహీధరంబుల మించుమత్తేభములును, నహివైరిగతి మించుహయపరంపరలు
నడయాడు కొండలనఁదగు రథములు, వడిసింగముల నైన వారించుభటులుఁ
బరమేష్ఠి కినమైన బ్రాహ్మణోత్తములుఁ, బరశురాముని గెల్చుపార్థివాగ్రణులు
ధనదుని మించంగఁ దగువర్తకులును, ఘనవిప్రశుశ్రూష గనుపాదజులును
నలరాజు నెలయించు వారకాంతలును, గలిగి యానగరము గనుపట్టు నెపుడు.

వా. అన్నగరంబునకుఁ దెలిగంటిదొర తెలుంగున నిరుపమానసంపదల సొం పొంది విజయవిక్రమవితరణాదిగణనీయగుణసాంద్రుం డగు విజయరాఘవ చంద్రుండు చంద్రవదనలు గొలువ నొకానొకచంద్రశాలాంతరాళంబునఁ జెలువుమీఱఁ గొలువుకు వచ్చెనఁట యెటువలెను.

దరువు-సౌరాష్ట్రరాగము-ఆదితాళము.

నలరాజురీతిఁ గల్వలరాజు భాతి, నలజయంతుచందమున నలునిచందమున[చ్చె నెలఁదులుగొలువంగావిజయరాఘవేంద్రుండు, కొలువుసింగారమైకొలువుకువ

వా. ఇవ్విధంబున విజయించిన విజయరాఘవభోజుండు రాజసంబున రాజరాజ సభాతులిత విలాసంబగు రాజగోపాలవిలాసంబు సేరి యందు యత్నంబునం బఱచిన నూత్నరత్నకంబళంబులపైఁ దద్దయు నొద్దిక యగు రతనంపుగద్దియ యందుఁ దీరుగాఁ బేరోలగం బయి కూర్చుండెనఁట యెటువలెను*

వా. ఇవ్విధంబునఁ బేరోలగంబయి తనచెంగటం జెలంగు మెఱుంగుఁబోణులఁ గనుంగొని డెందంబున నరుణారవిందేందిరాహృదయానంద సంధాతయగు నందనందను చరణారవిందసందర్శనవందనాభిలాషంబు గందళించఁ గించిద్వి వశుండై నముఖంబున నున్నవారిజాక్షుల వీక్షించుచున్న సమయంబున విన్నవించ నన్నగరి యన్నగార్లు వచ్చిరఁట యెటువలెను.

దరువు-సామంతరాగము-ఆదితాళము.

నిడుదకుళ్లాయలునిండుచోగలుఁబూని, నడినన్న యన్నగార్లుసముఖానకువచ్చిరి.

వా. ఈరీతిం జేరవచ్చిన యన్నగారు లన్నరనాథునకు మ్రొక్కి యేమని విన్న వించుచున్నారు.

అన్నగళమాట:-శామి పరాక్కు. కేళక్క మన్నారుకోవిల్లె యిరుందుం పంగునిత్తిరునాళుక్కు తెంగాయవాంగ, శెంగోలు పారుపత్యగారనుం, అంజి నహె నిర్వాహత్తునంబిమారుం, తలత్తారుం, జియ్యాళుం, యేకాంగియళుం వైరావియళుం, కొత్తియళుం, శ్రీపాదం తాంగియళుం, తిరువాభరణక్కణక్క ప్పిళ్లెయళుం, రాగభోగత్తారుం గూడి, ఆనెమేలె, శ్రీముఖ † వెళిందళప్పణ్ణిక్కొండు వందు తముగత్తిలె అరిక్కవణ్ణచ్చొల్లి ఆశారవాశిల్లె కాత్తిరుక్కరార్గళ్ శామి శిత్తం.

వా. అనిన విని యవనివల్లభుం డుల్లంబు పల్లవింపఁ జేరుకొనియున్న సూరిపు టంపు తలగడ దిం డొకదండకుఁ జేర్చి యభిముఖాసీనుండై పులకాంకురస్మేర

* ఇక్కడఁ గొంతలేదు. † వెళిందరుళప్పణ్ణిక్కొండు—అనియుండును.

ముఖారవిందుం డై నానునోరథంబున కనుసారి గా నెయ్యంబున నయ్యె దయసేసెగా యని యూదిక్కునకు మ్రొక్కి యేనునుమన్నాఁడు.

నాయనివారిమాట:—రారోయి కంచుకులార వాని గక్కున రప్పించరోయి.

వా. అనిన విని యాకంచుకు లటుచేరి వారిని బిలిచే క్రమ మెటువలెను.

కటికివార్లమాట—వోహోయి నంబిమారుం శలత్తారుం జియ్యాళుం కొత్తియళుం కణక్కప్పిళ్లయళుం రాగబోగత్తారుం యెల్లారుం సముగత్తుక్కు వారుంగో.

వా. అని పిలువంగా నంబులు వచ్చేక్రమ మెటువలెను.

ద. మణిముకురంబులు మెఱుంగుకుండలములు మేలుకుళ్లాయిలు బురుసాకబాయలు, నరిగదుప్పటులు, ధరియించి నంబులు స్థిరముగవారును దాము ధరణీశుకొలువుకు వరుసగా వచ్చిరి.

వా. ఇవ్విధంబున వచ్చిన యర్చకులు, అచ్యుతవిజయరాఘవసార్వభౌముని నాశీర్వచనగోచరుం జేసిరంట యెటువలెను.

నంబులు ఆశీర్వాదం చేసేది:—మంగళాని భవంతు మన్నారుదాస హేమాబ్జనాయికారాజగోపాలస్వామి పరిపూర్ణకృపాభివృద్ధి రస్తు. తిథాస్తు.

వా. అనిన విని యవనీంద్రచంద్రుఁడు శ్రీముఖంబున కభిముఖముగా నెదురుకొని సంతుష్టహృదయుం డై సాష్టాంగదండప్రణామంబు లాచరించి బత్తిచే నుత్తమాంగంబున శ్రీముఖంబు ధరించి నంబులొసంగు నిఖిలపురుషార్థసాధనంబులగు తీర్థప్రసాదంబులు స్వీకరించి యాస్వామి శ్రీముఖంబు చేరువనున్న రాయసముతో యజముఖచేతికియ్యంగా వారు చదివి రంట యెటువలెను.

శ్రీముఖము. ఏతత్సురాసురాధీశమౌళి రత్నప్రభారుణం శ్రీమద్ద్వారవతీనాథశాసనం శాశ్వతం పదం శ్రీమదనంతకోటి బ్రహ్మాండ నిగ్రహానుగ్రహంబులకుఁ బరిగ్రహించిన మునిసంఘంబుతో వేదండవరదుని నగరిదళవాయి యగు విష్వక్సేనులు సకలకల్యాణగుణసంపన్నుం డై మాయావాది మదవిభేదకళాధురీణుం డై షోడశమహాదానదీక్షావిచక్షణుం డై మన్నారుదాసనామాంకితవిశాలవక్షుం డై శ్రీరాజగోపాలస్వామి ప్రియపుత్త్రుం డై హెచ్చు. అచ్యుతవిజయరాఘవభూపాలునకు వ్రాయించి పంచిన మంగళాశాసనంబు. శుభకృత్సంవత్సర ఫాల్గునబహుళపంచమీగురువాసరంబున స్వాతీనక్షత్త్రంబున బ్రహ్మోత్సవ తిరునాళ్లకు ధ్వజారోహణం బై యందుకు పదునెనిమిదిదినంబున

కోపించినతక్షణంబున రథోత్సవంబు నడపెంగా నన్నది గనక యామంగళా శాసనంబు విన్నవిశ్వగ్రాంబు నఖిలదేవతానగరదాతులు సహసానంబుగా నశ్వరా ద్వారకానగరంబునకు నాగి వచ్చి హరిద్రాసరిద్రాజత్తీర కల్పితానల్పకల్పక కాంతారాంతరంగగృహాంగణంబుగా హెచ్చించిన కాంచనపంచాననపీఠంబున విజయంచి యుండేది మంగళాశాసనం.

వా॥ ఆవసరంబున, కోనేటికాపులు లెక్కలు వినిపించినట్టు చెప్పుచుండెను.

మూణెముక్కాలె మూవరైమూముక్కాణి, మూణెముక్కాలె మూణు మాముక్కాణి, అరెరెండుమాక్కాణి అరెరెండుమాక్కాణి, శామి పరాకు, లక్షత్తెంబెదునాయిరం పొన్నుక్కు, తిరువిళయాట్టు గ్రామంగళానదుక్కు రథు అధిక గ్రామంగళాలొంబ్బంధు, ఉళ్ళడియల్, శాశ్వతనాలు, మడప్పళ్ళి పవిరెండు, కచ్చనత్తిలె మూణుమహాణం నడక్కుధు, యిదుక్కుమన్నంగాలుతె మూణులక్కల నెల్లుం, ముప్పదునాయిరంపొన్నున్నుం, గుస్తిహసప్టె యెళథ కొండార ॥ ౧॥

మహాకకరణం చెప్పేది:—స్వామి పరాక్కు, అందప్పడిక్కి నెల్లుం అళ వానల్ పొన్నుం శెలిత్తానుల్ మకియుగారక కోవిలప్ప త్తిరం నడప్పివియ్యా మల్ అల్లాం బాక్కుకొస్తరొమెన్న నెల్లల్లాం పరంబాశాచ్చార, కోవిళుక్కు శిరిప్పుకట్టళయు, అరమనె యిలె దినమొన్నుకు అంబెదుపొన్నుకు, డుక్కురా ప్పొలెయాచ్చిధు ॥ ౨॥

శామి పరాక్కు, యిదుతవిర, పుష్పనప్పెలె లక్షత్తునంబెదునాయిరం యిలెప్పినరం, అంబెదునాయిరక్కలకొట్టకాణం, అధల్లాం కరతొరయిలె శెందు పొరధు, కృయక్కారం సయిలె కడగెట్టా తిరువెళక్కు యొణ్ణికొళ్ళా ప్పొలె యాచ్చి, ఉత్తరపారుపత్యగారర్, అంగుం యింగుం వోడిక్కొండు తిరి యిధివాళియ వొన్నుం పరామరిక్కుగు ధల్లై ॥ ౩॥

మహాకరణ:—శామి అడియెన్ తెణ్ణప్పం కేట్టగుళ, నంబిమారు యెల్లాం కోళంబుప్పాలుం, తిరువిశాం సాన్నిధ్యవాళియ, వారువరాహాలుం, వొణ్ణుం, అరిక్కె యిత్తవాళిల్లై, యిదుత్తవిర, అరమనెయిల్ కరక్కట్టు కొట్టుక్కు, మువ్వాయిరం పొన్నుం, మొదల్కడర మువ్వాయిరముం కుడుత్తిరుక్కరదు, అదువుం అరువుప్పణ్ణి అంగప్పణముం తంపయిల్లై, స్వామిశిత్తం ॥ ౪॥

అతికారిమాట—స్వామి వీరు యిప్పుడు విన్నపంచేశినండ్లులో వొంటికూళ నామింగ మోపాడిఅయితె పొళకూళకు పదికూళ లిచ్చెను.
వా॥

మణితుగాండు చెప్పేమాట—స్వామి అయనువెయ్యి రెట్ల శౌండెక్కల్లాం, అది యే
నిరుక్కీ లేనే, కణక్కు వెళంగియెన్మిలే శౌనుండ్ర ఢెల్లాం కుడిక్కిరేణ.

నాయంకుచెప్పేమాట—అవురా మీరంగలెల్లా యెరంగమా, మేము ఫాల్గునో
త్సవానకు వస్తున్నాము అంతాపరామర్శించుకునేము.

వా. తదనంతరంబ మునం బంకురింప నఫల్గుణఫాల్గునోత్సవారంభు లగునంబులఁ
దాంబూలజాంబూనదంబులం బహూకరించి పంచెనఁట యెటువలెను.

వా ఆసమయంబున నాను దేశపుర మహోత్సవయాత్రాముహూర్తవిధానతజ్ఞులు
ప్రశ్నఫలగణితభాగవిభాగాభిజ్ఞులు దైవజ్ఞులాసార్వభౌమసన్నిధి సమ్ముఖమ్మునకు వచ్చి
రఁట యెటువలెను.

ద పట్టునగ్ధసములు పెట్టి పంచాంగములు పట్టి, పట్టభద్రుని జేర వచ్చిరి దైవజ్ఞులు.

వా సువిధానఁ జేరవచ్చిన సిద్ధాంతవేదులం జూచి యద్దారుణేపరిణి యేమను
చున్నాఁడు.

నాయంకు అనేమాట-రారె మీరు మహాహూర్తికులార, పెరుమాళ్లకు బ్రహ్మతిరు
నాళ్లగద, సేవించి రావలెను, ముహూర్తం నిర్ణయించవయా.

వా. అని భూనాయకుం డానతిచ్చిన గణితజ్ఞులకు లగ్ననిర్ణయంబునకుగా విచ్చన
గా బహుచర్చలు నడచెనఁట యెటువలెను.

భైరవజోస్యులు-- మంచనభట్లుగారు పంచాంగం విప్పుడా ॥౧॥

మంచనభట్టు — భైరవజోస్యులు నేనని మాటలె అనుదువు. చక్కంగా
అశ్విని భరణి కృత్తికలు గురుతెరుంగవు నీకు పంచాంగం విప్పేదిన్నా నీ
భవిష్యతి ॥౨॥

భైరవజోస్యులు-మంచనభట్లుగారికి మూలానక్షత్రమో మాటాడకమునుపె
మూలం లేకుచున్నది ॥౩॥

మంచన—వోరి భైరవజోశ్శిగా తిథివారనక్షత్రయోగకరణాలలో వొకటి గురు
తెరుంగవె పంచాంగ మనంగా యేందిరా ॥౪॥

భైరవజోస్యులు—మంచనకు ముక్కుమీదనె వుండును కోపం, సూర్యసిద్ధాంతం
యెరింగినవాని కొడకవు, మొన్నటి అమావాస్యానాడు ముప్పాతికాపరక
గ్రహణమనిన్ని ఆగ్నేయమన్వర్య అనిన్ని దబ్బరలే వ్రాస్తివే. మేము ఆర్యభట
వాక్యవరాహితాల గ్రహస్ఫుటం చేసి గ్రహణము లేదంటిమే ॥౫॥

మంచన—నీవు పోచనసోమయాజులవారింట మొగవాండు బుట్టునని ప్రశ్న చెప్పి
యేకాక్షరప్రయోగం చేయించుక వస్తివె ॥౬॥

భైరవ—నీవు బుద్ధ్యారాధానికొడుకు బచ్చిగాండు పదహారోయేంట పల్లకి యెక్కు
నని జాతకం వ్రాస్తివి, యిదిగో బిచ్చ మెత్తుక తిరుగుచున్నాండె. ౭.

మంచన - నే ఫలభాగం వ్రాశిన దిక్కున పదివేలమంది పల్లకి పదస్తులైనవారు
నీకేమి తెలును పోరా.

మధ్యస్థి—వోయి చాలించరోయి మీరాజగడాలు. నగరివారు ముహూర్తం నిర్ణ
యించమనుంటె యేపాగాధాలాడుచున్నారు.

వా. అనిన విని వారు సంవాదము చాలించి లగ్ననిర్ణయము చేసిరంట యెటు
వలెను:—మేషం, వృషభం, మిథునం, కటకం, సింహం, కన్య, కన్యకు నాల్గవ
వీక్షణ శుభవీక్షణాలు కలిగినప్పటికిన్ని తులాలగ్నము చరలగ్నము గనక,
యాత్రకు మహాప్రశస్తము, లగ్నాధిపతి శుక్రుండు సప్తమమందుండు కేంద్రించి
లగ్నము పూర్ణముగా చూస్తున్నాండు. నవనాల్గువీక్షణశుభవీక్షణాలు కలిగి
యున్నది గనక భాగ్యస్థానానముండే బృహస్పతి చూస్తున్నాండు గనక,
“యోయో భావస్స్వామిదృష్టో యుతో వా, సౌమ్యైర్వాస్యాత్తస్యతస్యాభి
వృద్ధిః, కళ్యాణసిద్ధిః పువరాగమశ్చ” అన్నాండు గనక తులాలగ్నము
విజయయాత్రకు మహాప్రశస్తము, సార్వమిచిత్తము.

వా. అన విని యంతరంగంబున సంతోషంబంది మెచ్చుగా నచ్యుతవిజయరాఘవ
క్షితితలాధ్యక్షుం డక్షణంబ దక్షిణద్వారంకానగరంబునకు నచ్చెనట యెటు
వలెను.

దరువు - కేదారగౌళరాగము - ఆదితాళము.

మన్నారుదాసుండు మగువలు గొలువంగా, మన్నారు కోవెలకు మక్కువతో నచ్చె.

వా. ఇవ్విధంబున నచ్చిన యచ్యుతవిజయరాఘవుం డచ్చెరువందినచ్చెలులుం
దాను ముచ్చట దీర నచ్చట దిక్ప్రాకారగోపురాకార నారకాసారనవ్యతరది
వ్యారామ సీమంబు లవలోకించి వచ్చిరంట యెటువలెను.

సీ. విజయరాఘవమహీవిభుండు దాంగట్టించు గోపురంబులు మించు గోపురములు
చక్రవాళాద్రితో సరిసేయం దగుకోట యారసాతలమంటు నగడితలును
దివమాళిగలచెంతం దీర్ఘైనవీథులు మేరుమందరముల మీఱు తేర్లు
కృష్ణతీర్థంబు హరిద్రానదియు క్షీరసాగరముఖములౌ సకలతీర్థ [లు
ములును జంపకవనశతంబులునుమఱియు, మన్ననారులు వేంచేయుమంటపము
కరితురంగమరథయోధవరగణంబు, పరంగం గన్గొనం గన్నులపండువుగను.

వా. ఇవ్విధంబున నవ్విజయరాఘవేంద్రుండు నగరవైభవంబులు విలోకింపుచుం

గాంతలుఁ దాను నంతఃపురప్రవేశంబు నటించిన యనంతరకథాసంవిధానం బెటువలెను.

దరువు-బాబిరాగము-రూపకతాళము.

అవసరంబులవారు వరుసాబ్జదేవికి । నవసరంబులు దెల్ప నతివేగమున వచ్చిరి.

వా. వచ్చి యాసమయసాయకజనకసమయసూచకులు మన్నారుదాసధీమనితో నేమని విన్నవింపుచున్నారు.

అవసరాలవారు—స్వామిసరాకు । పెరుమాళ్లు నరసాంబుసహదేవియు గరుడవాహనాధిరూఢులై తిరువీధులు వేంచేయుచున్నారు. స్వామిచిత్తం.

వా. అనిన విని యాయువనీవినోద యంతరంగరంగమున స్వాంగ రంగుమీఱ కొలువుసింగారం బయ్యెనంట యెటువలెను.

సీ. నెలంతయొక్కతె చేరిసిలువుటద్దమునఁబట్టెఁ జెలువయొక్కతె యొసఁగెయొనర్చెఁ
చంద్రాస్యయొక్కతె జాజిపసుపుల్ సుట్టెఁ బూఁబోఁడియొక్కతె పసుపూల్ జాఱఁగట్టెఁ
గలికి యొక్కతె దిద్దెఁ గస్తూరితిలకంబుఁ గనకాంగి యొకతె చొక్కట్లు వెట్టె
బాలయొక్కతె బంగారుకుంకుమపూతను బూన్చె నసకియొక్కతె ముఱిచట్టదొడిగెఁ
దరుణియొక్కతె హారపుదట్టిఁగట్టె, వనిత యొకతె దుప్పటివలె వాటువైచెఁ
బడఁతియొక్కతె చెవులఁ జవ్వాది యుంచెఁ, గొమ్మయొక్కతె కుంకుమ నిమ్మి నలఁదె.

వా. ఇవ్విధంబున నవ్వనితలు గైసేయ మఱియు నమ్మన్నారుదాసుఁడు వన్నెగా సింగారించుకొని నంట యెటువలెను.

సీ. నైమలతలుమెట్టు వామపాదంబున నందెగా బిరుదుపెండెంబు వెట్టి
సాధుబృందముఁ బ్రోవఁజాలు హస్తంబుల నలుగెంపుల కడియములు పూని
మన్నారుదివ్యనామము నిల్పు నురమున మేలైన గోపాలతాళి వైచి
హరినామకీర్తనం బాలించువీనుల ముత్యాల నవరత్నాల మురువులూనెఁ
జెలువమన్నారుశ్రీపాదములఁ జెలంగు, నట్టి శ్రీతులసీదళంబునుదాల్పు
శిరసునను జాలకాంతులు చెలువు మీఱ, రతుల హెచ్చిన వచ్చు తురాయిదాల్చె.

వా. ఇవ్విధంబున నవ్విశ్వవిశ్వంభరారమణుండు రసనివేదనంబులుం దాను విహంగపుంగవవాహనోత్సవాలోకనముత్సుకత తత్సమయోచితశృంగారంబు రంగుమీఱ రంగస్థరంగమమతంగజశతాంగకులసమాకులంబైన రాజవీధిని దేజంబు మీఱ విజయుని రీతి విజయంచుసమయంబునఁ గనకాబ్జనాయికాకనకవనీనాయకులు మురువుమీఱ గరుడవాహనాధిరూఢులై వేంచేసి రంట యెటువలెను.

ద. సౌరాష్ట్ర॥ ఆది॥ పలుకులరా తేజని బొలుపుమీఱఁగ నెక్కి, చెలువమున్నా
సుసు జెంగమయు వచ్చెను.

వా. అనంతరంబున మీసరంబున నంబుజాక్షుని వెంటనమ్మ వారిజాక్షులు ముదముమీఱ వసంతకేళిక విరిపించిరట యెటువలెను.

పదము. తాళిజాలా తెయిమించి రా

కాళింగ్ సన్నెలుకోరా బంగారుసున్న మొక్కేరా ॥ ౧

మగఁడు నామీఁగ సంగత్తె సుముతె మొగలు హెచ్చెరా
గిరిశవాహన కొఁడుకు జేర్పరా ॥ ౨

వా. ఇవ్విధంబున వచ్చెలువ సువాసనను జెంగమయు వేంచేయు నయుయంబున నాదిన్యకు భాగంబులను యోగానందహావస్థయు మల్లిన శ్రీజోగిరాజసూను లైన తెల్లగోవిందరాజులును గన్యవత్సరంబున గానంబును శ్రీగిరపాతయు నవగ్రహరాశ్యంబులను చక్రవాళము నరసుదావహారి గుణనగరిరాజ స్వామియును నీలాంబుజశోభాకారంబులను నీలమేఘస్వామియు శృంగార వైభవం జెలంగు సింగపెరుమాళ్లను వసిష్ఠుజనాంపాలం రఘుశేంజపురి నరసింహాలం బును రఘునాధనవనాథప్రతిష్ఠాపనం బగు రఘునాయకులును రఘునాథపురాగ్రహారాగ్రహ రామ శ్రీయుం శ్రీనరఘునాయకులును, ఆ రఘునాధసుతుజనాభిలంబును రంగిన్వహాలు లగు తిరుమంగయాళ్వారు లును ముఖ్యులుగా సురసాలచేతఁ బూజలు గొనుచుండెసు నుండి వేం చేయు మూర్తిగల నిజాలయంబుల సంపత్తి నవసరంబులవారు బడి బడి విస్మయింపఁ గనకనిపింపకొని ముందుగ భేరీశతంబులు బోరుకలంగ నమంకచాలు రంగ బలంబులు రంజిల్లగ సమ్మెట గోణులు లగు గొడుగులును జొక్కపంబు లగు టెక్కెంబులును సురుదు లగు బిరుదులును మానుజసరియు నోత్సవశాలంబు లగు నలంకారంబులును జలరాశిం బోలిన వాల్గంటీలును వెలవెలఁ దీగ నాగిసంబుల తేరులును ప్రసిద్ధంబు మీఱఁ గావించు రావణ కుంభకర్ణ వాలి సుగ్రీవ హనుమదాది భవనంబుల మించు దీపప్రతిమలును, నవ్వు పైపమెరుపు దివటీలును నంచులుగి మించు కంచు, వెండి, బంగారు దీపతీలును రాణగల బాణవిద్యలును దండిగా నిండియుండ గోష్ఠనోత్సవ గోపికానవప్రాపహారణభావ ప్రసూనలును సింగుల వసంతకేళికవిధంబును మల్లెల మల్లెయుత్సవాగంబును మొదలుగాఁ బలుగలఁ గన్నెతొప్పు బ్రహ్మోత్సవప్రసూనలును విజయరాఘవ భూచక్ర

విభుండు సమర్పించు భూచక్రగొడుగులును సౌవర్ణరాజచ్ఛత్రచామరధ్వజ వ్యజనాదులును, బంగారు బంగారు పనిహంసపువులు గలహారిగలును విరుగడలఁ బాలుగా నడవఁ బొగలేసి పగలువత్తులు మున్నుగా వెన్నెలలు గాయ, యగ్గాళెలు బూరగాళెలు దిగ్గనాదంబుల నగ్గలంబుగా మ్రోయ వ్యాద్యంబు లగుచక్రవాద్యంబులును, బంగారు సంగీతమేళంబులును బాలికలు పినుపించు కేళికలును సన్నిధం జన్ను మీరాల వెనుకదిక్కునఁ గనక ప్రతిమాచిత్రితంబై యుప్పరం బంటు గొప్పపూచప్పరంబు పసరి నరిగజంబులును గజంబులమీఁది నిమామీరాలును దిక్కులఁ బిక్కటిల్ల నొక్కటిగఁ మ్రోయ పల్లచెంగలులపల్లకాంబయు శ్రీరాజగోపాలస్వామియు రాజవీథిని దేదంబు మీరాల వెంచేయు నవసరంబున నవ్విజయరాఘవేంద్రుఁడు జన్మములును దాను గోరకమీరాలఁ జేరిక జేరఁ జేసెంచి మాదిస భావించి ప్రదక్షిణంబు గావించి తత్ప్రసాదంబు స్వీకరించి మామున్న నాలుగు సన్నుతి చేసె నలు యటులనెను.

సీ. కనుగొనినను చిల్కు కడకంటిచూపుల గరిమతో భక్తులఁ గాచువానిఁ
జంగమానునుమించు సంతసంబు గనుపించు ముంగలవుష్పముద్దు మోమువానిఁ
బన్నంబుపై వ్రాలు భ్రమరంబ జననింపు మటికుసుమాల్లు నేటువాని
విజయరాఘవరాయ విజయంబు చేసుకొన్న కనకవేత్రము కేలఁ గలుగువాని
నొంచలను నెరిముసిదాల్చు సంగరాన, గొప్పపొక్కులు వినుతనొప్పువాని
రాజితం బనకనకాంబరంబు వానె, నంటె మన్నారుఁ గన్నులు కఱవుదీఱ

వా. అని యన్నుతించి విజయరాఘవచంద్రుండు చంద్రనవరలం దాను నయ్యాదుకులచంద్రు నత్రభాగంబున సంచారితాదగోపాలుండో యని ప్రపంచమూహించ నచ్చటికి మన్నెకంటులు ముచ్చటదీర నచ్చు విజయరాఘవేంద్రుని విలోకించ వచ్చెంట యటులనెను.

కుడసాంవేరి॥ ఆది॥ ప॥ అంగజునిచెలువుఁ నాను మన్నారుదానుఁ, బొంగుచుఁ గనుఁగొని పూనివేడుకను॥ బంగారుమేలెన బాగుమీరంగఁ బాం, శృంగారముతో లెల్లఁ జేంవచ్చె రిపుము.

వా. ఇవ్విధంబున నచ్చిలువలు (నచ్చి) పిచ్చివవైడితి నచ్చట నేమని ముచ్చటలాడుచున్నారు

ద్వి. చెలువమున్నరుదాను చెలువంబుఁ జూచెఁ, బలిమఁబోసె యుక్తితలయూఁచిమెచ్చెఁ, జానియొక్క తె వానిచక్కఁదనంబు, వేమాఱుఁ గనుఁగొని విస్మయంబందె

నవికరమ్మొక్కఁతె వానిమొయ్యాన్నీ సు నమ్మ, నప్పనారయనిమెచ్చి మాదాయనిలి చె
సుదతి నొక్కతె వానిసాగనుం నాను, సునిగాని వీఁడెపో సున్నఘుం వనియె
వాలగా చపిన మెచ్చి నసినిదమొక్కకు. నాలవ్వని జేరాంచి చెలరేఁగి పిలిచెఁ
గులుకు బంగారంపు గుబ్బలు, బలుకరించె నొక్కఁ భాన దప్పుమను
వాపు కెట్టించెదా వలగాయ లోను. జెలునాదాయలు నమ్మఁ జేకోని యనియె
నే వింతదాన నా నీ వింతసేయ, నాదరించి దసికుంట రాపునేయక న
నింటికో పినకి నింతగద్దెంబు, నింటికిఁ డీసిని పాటి గాంచొక్కలు జగిలి
నీపలు లింపలు నేయుచున్నారు, చేసినో యిగనినాకు జెలియ సేయంగఁ
నొప్ప మాఠాలఁ జే కోపమో తెవదు, సామ్మేమి పోదు ముమ్మనగిలు వాని
పీవి మెప్పించనే నెంటనో నేను, నూనాప్పు మొనగాను జూడునా నేర్పు
అనిముచ్చటలు హెచ్చరంగ నా నాలు, ఘన మునోరథములఁ గలఁగి తానేళ.

వా. ఈరాగున నీరాదిరాసనిలాకలాలనినీయ తెనవరాపనములు నూనశిగాని
వానళి గెరింపలేక సొంపుపనిలి వెసినిల్లుదూనికి కడలేని మోహంపునిలి
మునిఁగి బహుళఘరంగుల నేయుచున్నారు.

ద - లలితారంభమును - ఏకతాళి.

వాచినవాడు లేనో వలపించునవాడు లేనో, చలము సేసేగి మిగా పరిసుకుఁ జేరగాగా !

[నాశాగా

రాగ - సావేరము.

చక్కని వాడు లేనో సాకీ, రను వాడు లేనో, మొక్కలింపు గుణము సవాసదా మోహ

వా. మఱియు నచ్చలు ననగలాంప, బుచ్చు సుదాసుం జూచి యేయును మున్నారు.

రాగ - ఆది.

నులింపు పెట్టిబోయనా, సుమ్మ వఁ గొరసేయనా
మయిలు హెచ్చరా సున్నగుదాస ధీరమూర్తుగు ॥ ౧
సమ్మ నెలు నేరా మనుఁ బొట్టు సేయనేరా
మన్నగుదాస లాలింపగా మనసు లాలింపరా. ౨

వా. మఱియు నిద్దలు గజగామనలు విరహతాపమ్ముం జూచి యేయును మున్నారు.

ద. మోహము నిలుపలేరా, ముదుపిజయ రాఘునధీర
మోహనాకార యేరా మొక్కను కౌఁగిలిరా. ౧
నీవు నేసేది మాయగా, నీకు తాఁ సుతేమాయోగా
నమెలే పతివమాయగా, పగలు రేలు మనసు మాయోగా. ౨

కళ్యాణిరాగము - ఆదితాళము.

కొమ్మ రమ్మని చీరరా కులుకు గుబ్బలు చీరరా
కమ్మవిల్తుండు పగదాయరా కొమ్మనీకేల లేదాయరా.

వా. మఱియుసఖులు కంజాక్షులు తంజాపురాధీశ్వరునిం జూచి యేమనుచున్నారు.

భైరవి - రూపకము - ౨.

ఆశ. యీనేనున్నేలాశయీనేల్, వాశియీ యున్నకూడ్పళవుక్కాటుక్కాల్ వాండా.

నాగగాంధారి - ఆదితాళము.

సొల్లవాడా సౌందరగస్యం సొల్లవాడా, యిల్లాయుం గెళ్ళచ్చొన్నా లెదో యున్నై యిరుక్కప్పోరా.

వా. మఱియు నొకవిలాసిని కళానిధిసూనునిం జూచి యేమనుచున్నది.

క॥ సాళగసౌరాష్ట్ర - ఆదితాళము.

బేగ బారో స్వామీ బేగ బారో త్యాగభోగరాయదయధనఘనాను.

వా. ఈరీతిఁ బౌరనారీతిలకంబు లంగరంగంబులఁ బలుకులు పలుకరింప మెచ్చుగా నమ్మన్నారువిజయరాఘవనృపసింగము౦గాని యనంగునిబారి సైరింపలేక చొక్కి తొక్కి యలసి సొలసి తదేకాయత్తచిత్తలై యున్న యనంతరకర్తవ్యసంవిధానం బెఱుపలెను.

ద్వి. ఆవేళ నొకయింతి యంగజుపంతి, చేఁబంతిపూబంతి చెలులు మెచ్చంతి
చెఱకువిలుకటారి చికిలిమైగారి, ముగుపౌఁజులొసఁగునకొమ్మ ముద్దులగుమ్మ
యంబుజన్మదుపాణి యలినీలవేణి, కలువపోఁగరికంఠి కలకంఠకంఠి
యొలజవ్వనపుఁదాన యిభరాజయాన, ఆలరాజపూముల్కి నలువలకల్కి
రాజచంద్రునిపుత్రి రమణీయగాత్రి, రాజసభాసన రాజీవనయన
చెంగావివలిపంపు చేలధరించి, రంగుముత్యాలముజంటరవికయుఁ దొడిగి
పసఁదొలఁ తెలుపున్న భాగ్యనయుట్టి, దశశింప సంపంగి సరిములు చుట్టి
తీరుగాఁ గస్తూరితిలకంబు దీర్చి, హారంబు లురమున హానుపుగాఁ జేర్చి
పంజులకమ్మలు బాగుగాఁ బెట్టి, రంజిల్లు కంటసరంబులు గట్టి
హరువైన బవిరెలు నమురంగనుంచి, ముసువుగా ముత్తెపుముసువు ధరించి
ముంగిటసరి పిణల్ ముద్దుకంటెయును, ముంగాముడంబులు మొదలుగాఁగలుగు
సొమ్ములెల్లధరించి సొగసుమీఱంగఁ, గొమ్మలు గొలువఁగ గోపాలుఁజూడఁ
గంతునిచేయమ్ము గతి సౌధమునకుఁ, దంతిమతీసతి కడువేడ్క వచ్చె.

ద - బిలహరి - ఆది

గతినాలుముందల నిన్ను రాణించఁగ, సతులతోఁ గాంతిమతి సౌధంబుఁ జేరె.

వా. ఇవ్విధంబున వచ్చిన శ్రీనివాసుని కంటె పచ్చవిల్తునిం గన్నయ్యను నెయ్యంబున సేవించి మదిని భావించి తనముచ్చట లిచ్చనవిడిగా నేమని విన్నవించుచున్నది.

ద - ఘంటారావము - ఆది.

చక్కరవిల్తునిం గన్న చక్కనివాని, దిక్కులక్కిచే నక్కునైనవాని. ౧

భుజబలంబునఁ జాలఁ బొగడొందువాని, విజయునిగీతిని దెలిసినవాని. ౨

కలవానితో సాటిగలవాని నాదు, చెలువునిగాఁ జేము చెలులసున్నారు. ౩

వా. అని యారాజకుమారిక తనకోరిక మన్నారునకు విన్నవించి కందర్పకోటి సౌందర్యధుర్యుని, ఆశ్చర్యచర్యు నాశ్రితపాలనధుర్యుఁ జూచి యాకాంతానాయక జనకుండు నానాయకుని జేరి చేసె నని మదిని మురియుచుండి తనపద్మమున్న ముద్దియ యవలోకించి కించిత్సనాతనహసనముగు వెలుగొన్న లా నాఁడు చెలువుసెఁ గుసుమశరసల్లోకంబులకు చేముడు సద్దులున మన్నారునకు విజయరాఘవునకు నేఁదారిని భేదంబుగానక యేమనుచున్నది.

పద్యం కాంతిమతి చదివేది

సీ. వక్షఃస్థలంబున వన్నెకెక్కెడు మచ్చ లాలితం బగువనమాలికయును
సరిలేనికరముల శంఖచక్రంబులు నపరన్నుమయా మైన నవ్యనేత్ర
మనుపమం బైమించు కనకాంబరంబును గమనామువిరాలు స్వద్రమాలనంక
ముంజేతులనుమించు ముత్యాలకడియముల్ చరణాబ్జములందు బిరుదు పెండె
ముమరె నిష్టతి యందును నందముగను, యెంత భేదించినను భేద మేమిఁ గాదు
కావున నురాజగోపాలదేవుఁ డితఁడు, దనర సుపర్వయంబును దాల్చె నేమొ.

వా. అని శుభోదర్కంబుగా వితర్కింపుచు నా బాలార్కతేజుని లక్షణోజ్జ్వలంబగు వక్షఃస్థలంబున భద్రప్రదంబగు మన్నారుదాసముద్ర గనుంగొని యితండే రతివల్లభనిభుం డైన మన్నారుదాసపీఠుం డని నిర్ణయించి యా పూర్ణేందువదన తలయూఁచి యాయయంత మాచంత మారువారంబు లావన్న లామిన్న లాయొయ్యారంబు లాముద్దు లాసుద్దు లామేటిపసము లావలపు లాసొంపు లాచక్కఁదనము నాహావ్వు నానవ్వు నాజవ్వనంబు నాహావ మాభావ మాయనుభావంబు లాది గాఁగలిగినయట్టి శృంగార విలాసకళాకలాపంబుఁ గనుంగొని యనంగునితాపం బోఁపలేక చాపలంబున నేవుమాని

యూపల్లవాధరం కెందంగొని వేదండయాన చంపకగంధి యగు ఖంజనపర
శుశిరోభూషణంబు భీషణంబుగాఁ దోఁచి చెన్నువిరాటిఁ గన్యాంతఃపురంబుఁ
బ్రవేశించెనఁట యెఱుఁగవలెను.

వా॥ ఆసమయంబున సకలశృంగారమూర్తి మనోహరుండును లీలగా నాచోళధరణీరమణీ
పరిణేతయును దమకును నెవ్వరులు లేని వేళ సకలజనస్తోత్ర
పాత్రం బగు వసంతోత్సవకథాసూత్రం బెఱుఁగవలెను

ద్వి॥ అంతట రాజచంద్రాత్మజ వేడ్క, సంతఃపురముఁ జేరి యతివలుఁ దాను
బుష్పించుబంతిగా బొంపిసి మెన, జవ్వాది గంధి పుష్పములు గుట్టి
కపురంపువీడెంబు కడువేడ్కఁ జేసి, నృపతిలకం బగు మన్నారుని మది నుంచి
యొయ్యారముగఁ దూఁగుటుయ్యాలఁ బవ్వళించి, నెలఁతసుఖంబుగా నిదురించు వేళ
మును దాను జూచిన మోహనాంగుండు, తనసన్నిధి కేతెంచి దయఁ బ్రకటించి
కౌఁగిలి నన్నుఁగ దివ్వెక్రొవ్వమరించి, పిం వాదిసరములు వేసవలింజట్టి
మోముమోమునఁ జేర్చి ముద్దిడి నిండు, ప్రేమతోఁ గౌఁగిటబిగియించి పెనఁగి
మొలకచన్నులు చీరి మోవియుఁ గ్రోలి, నెలవంకనఖములు నిలిపి పొసఁగి
యురమున తొడలపై నుంచి లాలించి, తగఁజేసి మన్నారుదాసుండ ననుచు
- - - - - - - - - - - - నేరుపు మెఱసి, - - - - - - - - - - - - యట్లు
కలగని మేల్కని కలకంఠకంఠి, వెలవెలంబోవుచు విస్మయంబందె.

హా॥ ఈలాగున మేలుకాంచి బాలికామణి స్వప్నంబున గనుకమ్ములు ముకుళభావం
బుం జేసి పూర్వానుభవంబు గానలేక విరహంబు గానలేక తనలోఁ దా నేమను
చున్నది. కాంత మతి చదివే పద్యం.

గీ॥ రాజగోపాలుఁ జేటికి రాజవిధు, వచ్చె సేవింప నేనేల వచ్చె తపుడు
విజయరాఘవవిభుఁ డేల వేడ్క వచ్చె, నమ్మఁగా కేమి కల నేల వచ్చె సఖియ.

వా॥ అని యానవసుగంధి తన చెలువుంబు కలలోన బాళిచే లాలించిన లీలా
విలాసంబులు తనలోన తాను దలంచి కలంగుచు వచ్చుటకి వచ్చిన నెచ్చె
లులం జూచి యేమనుచున్నది.

పదం - కాంభోజి - అటతాళము.

చెలువుగా నేఁడు నాకలలోన వచ్చిన, చెలువుఁ డేడే చెలియ చెలువుఁ డేడే. ౧
ముద్దుఁ బెట్టఁగ వాఁడు వద్దు పొమ్మంటినో, ముద్దుఁ దేలించి సొక్కించ నేరనో. ౨
మొలకచన్నులమీఁద నెలవంక లుంచితే, వలదుపొమ్మంటినో లేక వాడు సేసితినో
నీవి యంటఁగఁ దాళి నిలువరా యంటినో, యావగి వలచెఁగ నౌను గావంటినో.

వా. ఇవ్విధంబున దవ్వుని యవ్విభుని గలవరించి కలవరించిన నంచెమున్న మించుఁ బోణు లొకరికొకరు మోములు చూచికొని చిఱునవ్వు నవ్వి తమలోఁ దా మే మనుచున్నారు.

ద - ఘంటారవము - ఆదితాళము.

తెగునాళ్లు యేవ్రాఁకు తెలియ లేకపోయాను, తిరుణి యిది పద్దకుఁ దానేలు వచ్చె ౧
రాతిరిపొద్దున రమణి రావన్నంటు, చేతులాడించని జాణలాడీని ౨

నాదేరిరాగము - ఆదితాళము.

ఆఁటది మాచెనా మరాళ్ళభద్రుని, మాట లేటికి నాని మాయకులో నేను।
కనుఁగొన్నయంత నె కలలోన వచ్చె, ననుఁబోనె చెంతఁ జేరిన నెంత యానా।

నటనారాయణి - ఆదితాళము.

ముద్దువలె నుంచునా ముదితఁగుమాటలు, పద్దులు నిని రేని పేరిడిగాదా
బుద్ధిగాదిది నీకుఁ బోలఁతి యేమనేవు, గద్దెతీసనములు కాదు చాలింపు.

సుంటారిసము - జంపతాళము.

పూఁపచన్నులఁ బడుచు యేఘున్య మొకుఁగదు, పాపజాతి మగుఁడెల రాపు సేసీనె
సిన్నుంచి కాకఁటు నెలఁత నాగలు, క్రొన్ననఁబోఁ సేసివు కొంచగ త్తవా కాని॥

భైరవిరాగము - ఆదితాళము.

ఏలాగు నైనాను మాయింటివలపు, బాలరో యుసు మునొని బేలు సేయగాద

వా. అని యుత్సాహంబున దవ్వుమలు బహుభంగులఁ గనుగొనెనటు భంగింబు సేయఁ దలంచిన తలంపునఁ గలంగి నార ప్రేమాన యోగరాజకుమారి యేమని దూఱుచున్నది.

ఘంటారవము - అట - పల్లవి. [గీరా. ౧

చెల్లఁబో యుంవేలు చెలులు గిలిగిన ఘనము, ఉల్లంబు లాక నాకాసి యొద్దక సేయఁ
కలలోన నేఁడు నా చెంపునీ గన్గొంటినా, నలినాక్షు లెంతలు నన్ను దూఱెదరు.
నచ్చితనేమాయ వలపు పుట్టించఁలె, మచ్చిగ ప్రియగా మాగు సందముఁగూడి. ౩
వలపించి కలయసి వానిం దేవేరక, మొలకనే సెరగుగా నుడతు లంపలు నన్ను. ౪

వా. అని యుల్లసంబు లాడి పల్లవాధరం జూచి యుల్ల కల్లరిచెలు లే మనుచున్నారు.

కేదారగౌళరాగము - ఆదితాళము.

వలపనంగ నేమి చెలువుఁ దవంగ నేమి, నలినాక్షి యన్ని నేర్చినా వెచిన్నదానవు.

ఘంటారవము - రూపకము.

కలలోన వచ్చిన కాంతుండు నేఁడు, నలఁత యీమాటలు నేర్పెనా నీకు.

కన్నడరాగము - ఆదితాళము.

కులకాంత లేయూరు వలపు లేయూరు, నిలుపవే యింతట నీసంకుగుణము.

ఘంటారవము - అటతాళము.

భళి రాజచంద్రుని పట్టి నెపట్టి, కలఁగుదువా నీవు కలగని నుగుణ.

వా. అని యీలీలగాఁ దెలుప వలపు నిలుపలేక బాళిచే బాలిక యే మనుచున్నది. .

ద. సావేరిరాగము - రూపకతాళము

తిరుమలరాయని యీనీతి తనకుఁ గొంత తెలియునే, మరునిమాయలచేత మనసు కలఁగిని

మధ్యమావతి - అటతాళము.

కులసతి కేమనంటి కోర్కెగానంటిరే, భళి కళావతిపట్టి పట్టభద్రుండన తెలియరా.

గౌళిపంతు - అట - దరువు.

శాల నీకుఁ జెలువుండని పలపవి యేమనేరే, స్త్రీలని పురుషులని చెల్లఁబోలేరా.

పూర్వి - ఆదితాళము

నెరజాణమాటలు నేర్పెనా యంటిరే, నాయ నీమాటలు నేర్పం వలెనా

వా. అని యిప్పిధంబున సన్నదగంధ తీసరంపనుండు వేదంసిగమనలఁ గనరాని యుస్మన్మనమును దెపలఁబసూచుచు వెసఁ గుసుమాయుధుం డంపజాలమున వరల నెంపగిలాడి సొంపు పెలి యాసీయకానిపై నాటంపు ప్రేము మాట లేక మాటలేక కన్నీరు గ్రమ్మ విన్నన యూరకున్న నన్నూరఁడి గొన్నదాని నీహా సాగి గానగాహానం బుహించి యూహాగణాక్షు లెంతయు నంతనొంది చింతఁ జేత తీఁతన్నమానసంతాపచింతాపరిభ్రాంతస్వాంతులై తనలోఁ దామే మనుచున్నారు చెలికత్తెలు చదివే పద్యం.

సీ. పలికిన మనసొప్పెఁ బ్రతిమాట వల్కదు పలుమారు తనలోన పల్కఁగాని
చేయి పీకెయుదిరాఁకఁ జెప్పంగ నొల్లదు చింతచేఁ జెక్కిటఁ జేర్చఁగాని
సొంపు మీరాయుంచఁ జూపఁగా నొల్లదు స్రుక్కి తలవంచి కఁ జూచుఁగాని
రహిమించు చిత్రము వ్రాయఁగా నెంచదు నమునఁ గోనగోట వ్రాయుఁగాని
వేయుఁ జెప్పంగ నేల నీ వెలఁది కిపుడు, మదనతాపంబు నిన్నాఁడు గదుముకొనినొ
మవిదఁ గన్నాని మన మెటు లోర్వవచ్చు, నంత కించి యొక్కతె నటిపచ్చు.

వ. అని యాలాగున బాలిక లాలోచన సేసి యానారీతిలకంబు నొకరీతి నూఱడించ నెంచుకొనుచు నయంబున నాకాంతలు కాకాంతిమతికిని బరస్పరోచితవచనరచనా చమత్కారంబు నడపెనంట యెఱుఁగవలెను.

పూరిబి - ఆదితాళము.

నీయంచనడ గన్నెల్ల నాయింపు మనసు కుందు, నాయంచనడ లేల రమణి నాకేవి వేళ
ఓ రాజముఖులారా యోరాజవాహినినో, యూర్మ్యరింపున పలుకుమాచు దారిగోరుదును

మాంజి సన్యాసి - ఆదితాళము.

ఇందుముఖ నాలు నీకు నిందు సేసెనపుడు, పందాగించ నీ విందేల రావు. ౩
తాళిమించిన నాగమోవి పలుకగాని, విరావిందు నేనొల్ల మాయల్ల నేమి. ౪
కమ్మకల్వకంటి నన్నేమంటే, కన్నె మొల్లపంక్తి నవ్వుఁ జేయుగాదా. ౫
చెలువమున్న కదాను దెలియ, చాటు చెలువబొమ్మల పంక్తి చెలువునను నవనె.
వ. అని యుత్తరము నావారిజాక్షులు నేమని దారాముమున్నది.

ఘంటారవము - ఆదితాళము

హితమైన నవ్వులు తెచ్చినవ్వగ, గజరాజగమన సిడయా రాఘవుఁ డగ్గుటకు.
కనుఱెప్ప వేసిన కలికిరో యమ్మ, యూర మంగి నాఁడు నాఁడు నిచ్చెని.
ఎవరు మారాడినా యుక్కు నాపెవులకు, మరి నానిపలుకు తెలెనున్నదని ౩
వేసుకు నవ్వరి పేరునా బిలిచినఁ, ప్రమ మన్నగుదాన యనేవరు వచ్చెనె.
వ. అని మనోరథనాగరాభరణాంగనాలికా కలికను దేలు బాలికను జూచి యాచకోరవిలోచన నీచెలువ తెలంపు నడకనేనిన నిలుపనలవి గాదని తలంపున దలంచి యేవెఱవున నాకలికి నేఱంగనా మూలకు మఱపింపవలెనని యొక దారిఁ బూని యుగ్గడాను నొద్ద్యాని యాతాము దేశప్రవేశంబు నటించిరంట యెఱుఁగవలెను.

చదము సన్యాసము.

సీ. ఎంగుమిరాజిన యల్లి గతెనచుఁ గొటుల నిగమముఁ గీలించెఁ బడఁతి యొకతె
జాలు పేటచేఱంగు చక్క సవరించి కైవంక గూడఁగాను గాంత యొకతె
బంగారు నవపాక్వ శారుగాఁ గముకళ్ల హరిగ వేడుకఁ బట్టె సతి యొకతె
జతన పాకు హెచ్చరిక నింపఁగాను నారికొఁ బత్కెను నకియ యొకతె దు
అపమును నగించి శాళాంచు యారుసడలి, పొంకముగ నొంటు ఱాతలపూరనిగవు
లలితగతి మీరిన నంగాదులు నగఁగ, ననజలోచన యుద్యానమునకు నచ్చె.

ద - మోహనరాగము - రూపకతాళము.

శృంగారరసములెల్లఁ జెలియనుదోడ్కొని, శృంగారవని లీలఁ జేరి రావేళ.

వా. ఇవ్విధంబున జన్నని నన్నదికిఁ దోడ్కొనివచ్చి యన్ననజాక్షు లన్నన వైభవంబు లేమని వర్ణింపుచున్నారు. చెలికత్తెచదివే పద్యం.

సీ. కొన్నిరో చూచితే గుంపులై యున్నవి చంపకంబులును రసాలములును
గన్నరో చూచితే గాటమై యున్నవి నారికేళములుఁ బున్నాగములును
జెలువరో చూచితే చెలువమైయున్నవి నారంగములును జంబీరములును
దనుశిరో చూచితే దట్టమై యున్నవి ఖర్జూరములుఁ గదళికాదులును
మగువ చూచితే మొల్లలు మల్లియలును, గంగికురువెంకపాదులును బొండుమల్లె
లల్లిబిల్లిగ నల్లెడ నలుకొనుచును, పలుగులు బూచి మొక్కలిడి పంచె నిచట.

వా. అని పలుకుచు వలనపనమానోద్యాన విహారంబు సలుపుచు నన్నని సమీక శిశుక జాతిజాతీకగకేకికులకోకకలహంసకోకిలాదికలకలాహంకారసాలంకారంబు నారింపనేరక కోరకోట్లను లయ్యన్నన మనస దేవతారాధన సాధనంబులు సంపాదించిరఁట యాలకిలెను.

దరువు - కళ్యాణిరాగము - ఆదితాళము

విరులు చిదిమి తెచ్చి విరిఁబోణి యొకతె, మురుని బూజసేతు మునియు దునపుచు.
పల్లవంబులు దెచ్చెఁ బల్లవాధరియొకతె, పుల్లంబులోఁ బుష్పహారములు నేయుచును
పత్రంబు లొక్కోకితపత్రలోచన రతి, మిత్రునిం బూజింప మెల్లనఁ దెచ్చె. ౩
తోయంబుఁ దెచ్చె నొక తోయదనేత్ర, కాయసంభవు నిల్లంబులోఁ జలుపుటకు
చందనగంధొక తె చందనంబును దెచ్చెఁ, జందమామల్లును కందర్పునకుఁ. ౫
కర్పూరగంధొక తె కర్పూరంబును దెచ్చె, దర్పకుని కాంతులీయ. ౬

వా. ఇవ్విధంబునఁ బువ్వుఁబోణులు ప్రేమ్వీలు దెచ్చి యవ్విరిఁబోణిచేత రతిరాజ పూజాసంవిధానంబు నడిపించిరఁట యాలకిలను.

పద్యము, కవివచనము.

సీ. సంతసంబున నింతిఁ గంతుని బూజించి యింపైనమురుకాఁక నాఁటితోను ము
నంగనామణులెల్లఁ జెంగల్వపువ్వగ్గియ చెంగట నెంతయు వంగుపువ్వులు[2]
నురిపొన్నక్రిందట హాసువులుగనిపించెఁ గొప్పైన పొగడచప్పర మొసచ్చి
పన్నీటఁ బనవిచ్చి మిన్నగాఁ గనుపట్టఁ దెన్నుగా గంధంపుఁ దిన్నె నైచి
చాతురిచాలంగఁ గస్తురిచేతనలికి, నిగ్గుదేటంగఁ గపురంపు ముగ్గు నెట్టి
తమ్మివిరిసెజ్జ పటముగఁ గమ్మనలపు, సోనజాజిచే నిజథామమునురం.

మ. రతిదేవి స్వకరాంబుజంబుల సుమస్రగ్దామంబులం గంధమూ
 మతిను స్వేచ్ఛకను న్వసంతు తోడను శ్రోత్రాంబకాసంబసం
 తతులుం గోకిల శారికా ప్రతతులం దివ్యద్విరేఫాళులన్
 జతగూర్చి లక్షయించి నిల్చి నుచటం జూచున్న యమ్మన్మథున్.

వా. ఇవ్విధంబున సంవిధానంబు నొనరించి బింబాధర లోకంబునందిచే శంబరా
 రాతి దేవతారాధనంబు సేయం దొడంగుట యెటు లనెను.

కామునం ధ్యానం ధ్యాయామి, శ్రీనజ మావాహయామి, సూనశరాసనాయనమః సింహాసనం సమర్పయామి, అనఙ్గాయనమః అర్ఘ్యం సమర్పయామి, వాత్స్యాయనసూత్ర ప్రతిపాద్యాయనమః, పాద్యం సమర్పయామి, త్రిలోకలోచనా సేచనకాయనమః, ఆచమనీయం సమర్పయామి, మానినీమానాపహారిణే నమః స్నానోపచారం సమర్పయామి, కనకాంగకురూపాయ శుకాశ్వవాహనాయనమః కనకాంబరం సమర్పయామి, పంచబాణాలంకారవిభూష్యాంగనాయనమః చందనం సమర్పయామి, అక్షయాయనమః అక్షతాన్ సమర్పయామి, కుసుమాయుధాయనమః నానావిధ కుసుమాని సమర్పయామి, అనుపమానరూపాయనమః ధూపం సమర్పయామి, మీనధ్వజప్రతిపాద్యాయనమః దీపం సమర్పయామి, హృదయభవ వేద్యాయనమః నైవేద్యం సమర్పయామి, శృంగారరసాధారాయనమః తాంబూలం సమర్పయామి, [illegible] నీరాజనం సమర్పయామి, సకలజనరంజనాయనమః పుష్పాంజలిం సమర్పయామి.

వా. అనంతరంబున [illegible] రాజున కారతి లొసంగుట యెట్టు లెను.

దరువు. అనేకైనమస్య నీరజనేత్ర, అనేకులిచ్చి రా రాజరాజునకు.

వా. ఈవిధంబున నారతిచే రోహిణీ సఖుతో షోడశోపచారంబు లాచరించి సేయుంచ శంబరారాతిం గొని సొంపు మీరంగ నాస్వభిమతార్థవిధాన సమర్థుం డైనమనసిజ దేవత నీమాని సన్నపింపు చున్నది.

దరువు. నలరాజ నే నీకుం బలునామాలు మ్రొక్కెను, జాలమునా గుదాసుం జేకూర్పనయ్యా.

వా. అని మఱియు నే మని ప్రార్థింపు చున్నది.

శ్లో. రతీశ త్వత్ప్రసాదేన రఘునాథస్య పాత్రజః
 మమ నాథో భవే దేవ రాజా విజయరాఘవః.

వా.అని ప్రార్థించిన తత్క్షణంబ పక్షిణసాళియైన యయ్యంగనకొంగు ముడి ఘటించె నత్తెఱంగున కనంగుండు తనంగు మానక కృతఘ్నకృతోపకార న్యాయంబున నాయంబు దప్పి యమానుంబు దాకి కాయంబున గాయంబులు సేయ వాఁడు లేక పాయని యూహ్యాయుజముఖ లజ్జ యుజ్జగించి సజ్జనున్న యజ్ఞాజముఖులు తెలియఁజాలని యుజ్జగంబులు తన్మయంబుగాఁ దోఁప నేమనుచున్నది.

పల్లవి - భైరవి - ఆది తాళము.

అం॥ పుణ్యంబున కళఁకు కింతయును లేక యింతగోపిఁ జేసితి సఖ్యనే ॥పదం॥
ముద్దుఁ బెట్టి ముందుగా మోపి గంటిచేసి, సుద్దులం దేలించిన జూదగాఁడే వీఁడు.
మచ్చికసేసి నాతో విచ్చలవిడి గాను, ముచ్చటలాడిన మునిముచ్చు గాఁడే వీఁడు
నిన్నరాతిరి ప్రొద్దు నీటు కాఁడవై వచ్చి, కన్నెనామానధనము గొన్నకన్న గాఁడే వీఁడు.
వా॰ అని మఱియు నేమనుచున్నది.

యదుకుల కాంభోజి - అట తాళము - పల్లవి.

తామసము సేయనేలరా, తనువంతయుఁ గాఁగిలియరా, కామించి వచ్చి జో యరా, కాఁకఁ దీరఁ జాలరా. ౧
చెలువుండ గుబ్బలు నెలవంకలుంచితే, పలుకుసి బ్బెపుగబ్బి గుబ్బలు గుమ్మరా నలుపు రెట్టింప వాతెఱ తేనె యూనితే, పలుచని కెమ్మోవి పలుగంటి సేసెరా నిరిజాణ జవ్వాది నెమ్మేన నలఁదితే, గనుబొమల నేను గాఁగిలించెరా. ౨
సంపంగి సరములు సొమ్ముంచ చుట్టితే, యింపున జడకొప్పు యేమి గొట్టెరా ౩
- - - - నీవునన్నుసరగున నూడితే, మమ్ము - - మెప్పించె నామన్నారుదాస.
వా.అని మఱియు నేమనుచున్నది.

కేదారగౌళ రాగము - అట తాళము - దరువు.

చలము సేయ నేలరా సామినీకు మ్రొక్కెదరా, తలిరువిలుకాని కేళిని వనవిదిలినన్నేల ముద్దుఁ బెట్టరాయని ముదమున నే వేఁడితే, నాగ్రిఁ జేరఁదీయక రోయరమోము సేసేవు [రా
వా.అని మఱియు నేమనుచున్నది.

కళ్యాణి - అట తాళము - పల్లవి.

వింతదానవా నే నీకు విజయరాఘవధీర, యింత దాఁపనేల యేలుమి నాననియరా.
సిగను విరులుచుట్టి జిగిమించు బుసనాసిమాలు గట్టి, బిగువు గాఁగిటఁ జేర్చి ప్రేమ రెట్టింప. చిగురాకుగెమ్మోవి చెంగి నే పలుగంటి సేయ, నగిన కారణమేమి నామీఁదానె దెలుపరా.

వా అని మఱియు నే మనుచున్నది

ముఖారిరాగము - అటతాళము.

భూనాథుండ నైతే పొగడించుకోవలెఁ గాక, నూనవతులందు దొరసామైతే
మన్నారుదాస వెల్లునా ౧

నారెకు నీచెక్కిలి నొక్కి సరినాన గోరఁజీరి, గాఢముగాను ముద్దు వెట్టి కౌఁగటఁ జేర్చి
చేరి నాపుక్కిటివిడెము చేరిమిందు నొసఁగంగా, ఓరిరారా యని పిలిచి తేనోపవ నేవు.

వా. అని మఱియు నే మనుచున్నది.

కేదారగౌళ - అటతాళము - వసివు

వద్దురా నే నీకు ముద్దురా మన మిద్దఱముఁ గూడిన
గద్దెకు మదనుని వద్దువిద్దెయు మఱి యద్దువుగాదా. ౧

ఏఁటికిరా నను వింత సేతురా, ఘాతికి నాచేను
బాసు లాడేవ నీకు లేదుగాదురా రాజరి వేళ. ౨

మొక్కితి నేను నీకుఁ జొక్కితి నక్కినని మాయఁ
జిక్కితి నన్నింక మక్కువ నేలరా చక్కనివాడా. ౩

సావేరిరాగము - అటతాళము

ఏలరా వేఁదాళఁజాలరా, చాలు నీవు నేను గాసిం నున్నాను
బాలా రమ్మని నన్ను లాలింపవేరా. ౧

కూడరా నను దయఁ జూడరా, కోడెకాఁడ మునుఁడు
దాడివచ్చెనిపుడు మోహించే మన జోడుగూడి చేకోరా. ౨

వింటిరా నీ నగలెల్లఁ గంటిరా, నంటువింటి నగ
వంటబంటు నాపై కంటుసేసీని వారించుటకిరారా. ౩

భూపాలరాగము - అటతాళము.

మానరా మగని పాద మానరా చాన రమ్మని మోవి
తేనె లీరా మన్నారుదాసరా నే నీకు దాసరాధేయ. ౧

మెచ్చరా నీమనసు వచ్చెరా గచ్చులేయక ముచ్చట దీరంగ
హెచ్చు ప్రేమ నిలుచ్చి కౌఁగిలీరా. ౨

పలుకరా నాపై వలపు చిలుకరా యలుకలు నలుకుదు
చిలుకకు నలుకుదు మోరక వెన్నెలకు వెలవెల నోదు. ౩

కన్నను వయసునఁ జిన్నను వెన్నెలకేటను విన్నగాతిరిగాఁడి
నన్నింత యేఁతురా మన్నారుదాస. ౪

వా.అని సఖియు నే మనుచున్నది.

పల్లవి. గాగా (ప్రెు)క్కా గా విజయరాఘవధీర కలకలాననములు గులికెడు చిలుకల
పలుకులు చెవులకు ముదకులగాగా ౧

మకుటిరీశరములు కరకరియుగమున మెరయగ గపలిదుగమున దొరసె
తిలకముగ లొమ్ముగ దొమ్మగ గన్నగ, త్రిమూర్తి నేములు ముమ్మరించెరా॥

వా.ఈహాదస నుదస వేదనోన్మాదజనితవికారంబులు బహుప్రకారంబులై తోంచ నాచిగురుబోడి గొయెకమలుంగుబోడి యంకంబున బొంకంబుగా జొక్కి సొలసి పగసరి గ్గు యుండు వేళ వాళిచే నీలాలక లత్యాదరంబున శైత్యోపచారంబు లాచరించిరంట యేటువలెను

ఘంటారవము - ఆదితాళము.

మదనతాప శిరయుక తె మురుంగ బన్నీరు సుదతి యుక్క తె పూలు సురటిచే విసరె.
జలజాక్షి నేత్రోక తె చలువగంధమున లెద్దెగలికియుక్క తె మట్టెగల వలసరులు.
చెలువ యుక్క తె నించె జెంద్రపుప్పొడి కలకంఠియుక తొక తెకపురంబుగా ప్పె.
పొలతి యుక్క తె గప్పె యాకుదుప్పటి వెలది యుక్క తె యిచ్చె నింపు చేబంతి.
తామరతూడులు తెఅమగ నమ్మెన భామయుక్క తె నల్లె బైపని జిలికి.

వా.ఇట్టులంగున సఖ్కాలినులు శైత్యోపచారంబులు సేయ నప్తతి నావిద్యరి చిత్తసప్రతిమకు జైతన్యంబు గలిగిన చెలువుపు దలిపి జెంది కొంతసంతసదీప్తి తనయుంతరంగింపటంతి రాక కెదురుచూచుచున్న యాసమయంబున విలాసవతి యను నెచ్చెలి యచ్చటికి నచ్చె నంట యేటువలెను.

న - సాళగసౌరాష్ట్రము - ఆదితాళము.

ముఖవుగాఁ గాంతిమతి ముచ్చట వినుదుంప, విరుల చెండుఁబూని విలాసవతి నచ్చె

వా.నచ్చి యానచ్చెకంటి ముచ్చట మున్న నెచ్చెలులఁ జూచి యేమనుచున్నది

ఆహిరి - జంపెతాళము.

చెలియున్నవిధమేమి చెల్లఁబో యావింత, కలికి నేనేరితేఁ గన్నులఁ జూతు ౧
ఏనంత నాగాఁ నె యింతి యెదురుగ నచ్చు, నేను జేసిన నేర మేమరో నేఁడు.
ముందుగామాటలాను ముచ్చటల్ దెలుపు, నెందుకో నాతో ను నేమాటలాడదు
మారంవటుండఁగా మెలఁతకు వెతకు, గారణం బేఁగానఁ గలిగినఁ దెలుపరే.

వా.అని పలికి యాబాలికను జేరి యేలాగున లాలింపుచున్నది.

విలాసవతి చదివేపద్యం.

సీ. చెదరిన ముంగురుల్ చెలువంబు మీఱఁగాఁ గొనగోళ్ల దువ్వుచుఁ గొప్పుమర్చి
చిటులుగంధపుఁబూఁత బటువుగుబ్బల నఱజాఱు పయ్యెదకొంగుఁ జక్కఁ జేర్చి
డెప్పరంబుగ నంటుపువ్విల్ రాలంగ మెఱసిన చెల్మి నెమ్మేను నిమిరి
చెక్కుటద్దంబుల చెమట పయ్యెదకొత్తి యుక్కునఁ జేర్చి నెయ్యంబుతోడ
సఖులలోన నన్నుఁ జాల లాలింపుచుఁ, బ్రాణపదము గాఁగఁ బన్నఁగున
చిన్ననాఁట నుండి చేసిన చెలిమిచేఁ, బుగులు దాఁచ నెపుడు మనసుఁ దనకు.

వా. అనిన విని నవదగంధ యాగకనకాంగితో నేమనుచున్నది.

కాంతమతి చదివే ద్విపద.

మన వీథిలో నిన్న మన్నారుస్వామి, యనువొందు గరుడవాహన మెక్కి రాఁగ
మానినులందఱముఁ గూడి మణిసౌధమునను, గనుఁగొంటిమి గదనేర్పు చెలంగ మనము
అతఁడో యాతఁడో యనకహా సొంపువాఁడు, విశాలగుణశాలి విజయరాఘవుఁడు
కులసతులము దాను గోపాలదేవుఁ, గొలిచినా పాదు గన్గొంటిమి గనుక
యాలేయు నిదురింప నసురోదయమునఁ, గలలోన విజయరాఘవశౌరి వచ్చి
తిలకంబుఁ దీసి దిద్దిన ననుచుఁ, జెలఁగి చెక్కిలి నోరఁ జేర నోయమ్మ
మోము మోమునఁ జేర్చి ముద్దిడె నపుడు, చేమోవి పలుకంటె సేసెనోయమ్మ
అలగు కుంకుమ గంధ మాలందద ననుచు, వలుదగుబ్బలు కేలఁ బట్టెనోయమ్మ
కనకాంగి కౌఁగిటఁ గదియించె ననుచు, నొవర - - - - - - -
కలకంఠి విజయరాఘవుఁడె నే ననుచుఁ, బలికి విరులశయ్యపై ననుఁ జేర్చి
కంతుకేళిని సలుపఁగాఁ జేఁదీము, నంతలో మేల్కొంటి నమ్మ వాల్గంటి.

వా. అని మఱియు నేమనుచున్నది

కేదారగౌళ - అట - పల్లవి.

ఏమని తెల్పుదు నేఁడు నేఁ గలను, కాముండు నా మీఁదఁ గడు నుచ్చరించినాఁడు.
మన్నారుదాసుండు మా యింటి కేతెంచఁగాఁ, గన్నారమ్మని పిల్చి కౌఁగిటఁ జేర్చి
చిన్నని మోవాని తేనెఁ గ్రోలుచు, సన్నజాజులు ముట్టి చాల లాలించినది. ౧
కలలోన విజయరాఘవశౌరి నను జేరి, కలకంఠ నన్ను గారవింపుచును
కలపంబు నెమ్మేనఁ గలయఁ బూసెను, మొలక చన్నుల మీఁద నెలవంకలుంచినది.
రంతుకాఁడైనట్టి రఘునాథనందనుఁడు, చింతకుదమ్ముని చెక్కిలి నొక్కి
పంతుమీఱంగ - - - - - - - - - నెంచినది. ౨

వా. అని పలికిన కలికిపలుకులు విని మాయావతితో విలాసవతి యేమనుచున్నది.

ఘంటారవము - ఆది - పల్లవి. [గాఁడంటవే.౧

హెచ్చుకోరిక గోరితివి యొలనాఁగ నీవు అచ్యుత విజయరాఘవుఁ జేరకోంచె
ఆటపాటలచేత నంతచందముల, మాటలఁ దేలించు మగువ లుండఁగను.
నాటిలేనట్టి యానాగ్వభామిని గోర, బోటిరో యిది నీకు బుద్ధిగాదమ్మ. ౨
తల్లి మన్నారుదాసవు తంత్రీ మూర్ధన్యంబు, చెల్లఁబో తోఁబుట్టు చేకత్తెకాఁడు
ఎల్లబంధువులకు నెన్నికేయుండదు, చెల్లె యీమాటలాడఁ జెల్లునా నీకు 3
కులముగల దానవు కోరివిజయరాఘవుండె, యాలుగఁ బెండ్లాడితే నెన్నికౌఁగాని
బలిమిముందుగాను మొసలుకరించితే, జాలిజాతి యదిమిగులఁజులకఁగాదఁటవే

వా. అనిన విని యారాయంతికి కాంతమతి యీనమచున్నది.

ద. హెచ్చుగా నామీఁద మచ్చిక గలిగిన నెచ్చెలుల్ వివరింప నీకన్న నెవరే.౧
పరులచిత్తంబులు బాగుగాఁ దెలియుము నెరజాణమాటాడ నేర్తువే నీవు. ౨
ఎంతకార్యం బైన నింతలో నీవు చింతసేయక నీవు చేకూర్పఁగలవె. 3
నేనుతో నెప్పుడు నిను నమ్మువారల యెనలేనిఇంతంబు లీయఁగలవె. ౪
నీయంటి చెలిగల్గ నీరజలోచన యీనాడె నాకోర్కెలీడేరుటరుదా. ౫

వా అనిన విని యాకుటిలకుంతల ఘటనఘటనాచాతుర్యధుర్యగనుక యాకన
కాంగి మనోరథానుసారిగా నేమనుచున్నది

కన్నడరాగము - అట తాళము.

నాయంటి చెలియుండ నోవాలుగంటి, యేయంతలేలనేయే పంతిదానా. ౧
తలంచినతలంపు తెలిపితే యీయఁగనుకి, నలరాజునైన నీయింటఁ జేసెను. ౨

నారింగరాగము - ఆదితాళము.

వాలుగంటి బయలుపందిలిఁ బెట్టుదు, గాలిమూటగట్టుదుఁ గంకనీకేల
ఎటువంటిదాననైన నేనెలెనంటి, చిటుకుమనకుండాను నేర్పునేను ॥

వా అని సంభావించిన సుందరాననం జూచి యారాయంతిముఖ దుంపంబువ
ముగ్ధంబు గంభీరించనే మనుచున్నది.

కేదారరాగము - అట తాళము.

నీయంతదాననని యేయంతదెలియుదు, నోయెంది నామనవి నాదిక్కు నీవే.౧
నానాయకునితో మనసు నిల్చితివేని, మానాయకుని మాన మునుపటనేనీదాన.
మసామి తెలియు నీవు నీసంతోషమును, నీసామిగాఁ నెంచి నేఁతి మమ్మేలు 3

వా. అనియుంచిన నా చంచలాక్షి యయ్యలివేణి [illegible] - - - బుద్ధి యుతించిన
యనంతరంకథాసంవిధానం బెట్టువలెను.

దరువు, సావేరిరాగము - రూపకతాళము.

పాదగమననిడుదగమన స్వామిద్రోహియపాదవింతె
పాదవస్త్రనడుగమన స్వామిద్రోహరగంపబిరుద ।
పాదాలంకారాచెలువదేవేంద్ర దృష్టిముష్టిప్రధాన
పాదావధానయనుచుఁ గటికగమికాఁడువచ్చె ॥

వా. ఈరీతివచ్చిన చేరునకాఁడు తనవెంట నెట్టుకొనివచ్చిన కట్టికవారినిం జూచి యేమనుచున్నాఁడు.

కటికచేరువకానిమాట. — ।

యెచంద్రా వోరి మనవాండ్లు యేలినవారు కోవిలకు నాచుతిరుతానకు వేంచ్చేస్తావుండారు తొలంగించ్చరావోరి । లేరయూ వోయి లేరయూ. యెయె యెయరావోరి । అల్లా బాంపననాంశ్చి తోయరా ! అముసుంగువాణ్ని లేపరా హోహోహో సామిపరాకు పరాకు। పరాకు దొరలు పరాకు। రాజులుపరాకు।విద్వాన్సులుపరాకు । పరాకుసామికి

వా. అని బరాబరి సేయుచున్నసమయంబున నన్నరనాథుండు మన్ననారుసన్నిధికి నేనుంబున నాచుతీర్థంబునకు వచ్చెనంట యెటువలెను.

దరువు, ఆహిరి - ఆదితాళము.

ఎలమి మన్నారుదాసుం డింతులు గొలువంగాఁ। జెలువ మన్ననారు చెంగటికివచ్చె॥

వా ఇవ్విధంబున వచ్చిన యవ్విభుం డచ్చట నిమ్ముగచ్చు నవరత్నసింహాసనంబునఁ జెంగమలాంబికచెంగటం జెలంగి నిరునంకలఁ బొంకంబుగా గుణ్ణోసత్యభామలు కొలువుసేయఁ గన్నులపండు వగుచుఁ దనసన్నిధిసేసి పెన్నిధివలెఁ గొలువున్న మన్ననారుల సేవించి సాష్టాంగదండప్రణామంబులు గావించి యాచెంగట రంగుమీఱ నొద్దిక గావించిన బంగారుగద్దియమీఁద శతక్రతు శ్రీనివాసతాతయాచార్యశేఖరు లగ్రభాగంబునం గూర్చుండఁ బద్మాసనాసీనుం డై యమ్మహామహామహుపదేశక్రమంబున శుద్ధాదమునం బొనర్చి యందుఁ గొంద ఱాచార్యశిఖామణులు దివ్యప్రబంధంబులును గొందఱు భాగవతాదిబహుపురాణంబులు వినికిసేయుచుండ నాకర్ణింపుచు ద్వాదశోర్ధ్వపుండ్రంబులు ధరియింపుచు నయ్యాచార్యవర్యుండు ప్రశస్తంబగు తిమ శ్రీహస్తంబునం బ్రసాదించు మన్నారుదాసనామముద్ర పత్రంబుగా వక్షఃస్థలంబున ధరియింపుచు యజ్ఞోపవీతంబుమీఁద గావించిన రత్నమయం బగుజప

పరంబు చేఁబూని యష్టాక్షరీమంత్రజపంబు నలరాజగోపాలమంత్రజపంబు గావించి నిత్యదానంబు లొనర్చి తిరుకరగోపంబులకుఁ దిరువారాధనంబు సేసి తదనంతరంబున ముదంబున మన్నారుసన్నిధి నిలిచి సంతసంబున నింతులొసంగు చెంగలువసరంబులను సేవంతులను నింపులునింపు చంపకకుసుమంబులను బాజాలఁ గెందమ్ములను జెలువుమీఱు శ్రీతులసీదళంబులను సహస్రనామంబుల నర్చనంబు గావించి ధూపదీపనైవేద్యతాంబూల సమర్పణంబు సేయించి యారాజవదనలుం దాను నీరాజనంబు లొసంగి ధ్వజవ్యజనాతపత్ర చామరదర్పణధారణ ప్రముఖంబు లగు సకలోపచారంబులుం గావించి వచనకుసుమార్చనలుగాఁ దాము విన్నవించిన విన్నపంబులు వినుపించుచు సన్నుతించి సన్నిధివారొసంగు తీర్థప్రసాదంబులం గైకొని యయ్యంతులుం దాను నాగోపాలున కభిముఖుండై వచ్చి యచ్చటమెచ్చుగా నూత్నంబులగురత్నకంబళంబులయందు నొద్దియగు రతనంపుగద్దియమీఁద నిండువేడుకతోడం గూర్చుండి చెలువుమీఱఁ గొలువుసింగారం బై యయ్యాచార్యవర్యు లగ్రభాగంబున కలంకారంబుగా వేంచేసి యున్నయవసరంబునఁ గవులు విద్వాంసులు విద్వత్కవులును వచ్చిరఁట యెటువలెను.

దరువు, తోడి - ఆదితాళము.

నీలాలపోఁగులు నీర్కావిదోవతులు, మేలుకుళ్లాయులు మిసిమిదావళులు।
శాలునల్ తలపాగలు చలువఱచట్టలు, చాలమెఱయు విద్వత్కవులు సముఖానకు వచ్చిరి॥

వా. ఆసమయంబున గొల్లలచేరువకాఁడైన మల్లుగాఁడు వెఱ్ఱిగొల్లగనుక గఱ్ఱునఁ దేఁచుచుఁ జిఱ్ఱుమనుచుఁ జేరువనున్నతిమగొల్లలంజూచి యేమనుచున్నాఁడు.

గొల్లచేరువకాఁడేమనుచున్నాఁడు:—

అదొాంద్రా వాకిట సంద్దడి, మణమణా యెంద్ది, మిణమిణా యెంద్ది, మరమరా యెంద్ది, మిరమిరా యెంది, వెయివెయరావోరి, వారెవారె చినమల్లుగ, వారెవారెపాప, వారెవారె చిననూక, వారెవారె పెదబొమ్మ, వారెవారె చినబొమ్మ, యీాడకూళికాడేవాండు తవుడా అంట్టావుంట్టే నువ్వా, వారెవారెకూడు దినినస్తివంట్టరా, కూరాకేమిరా । ౧ ॥

మఱొకగొల్లమాట:—వారెకూరాకె । అల్లబాంపనవాండు సొరకాయ గానుగబిండ్డిన్ని యిచ్చెరా । ౨ ।

మొదటి గొల్ల అడిగేది:—వారె యే బాంపనవాంద్రా । 3 ।

మఱొకగొల్లమాట:—వొరె అల్లబక్కలావాటివాండు, పొట్టిపొడుగాటివాండు, వొకకన్నువ్రూనం వొకకన్ను తెలియదు, చెవిటివాండు, కాలు కుంట్టుతా వచ్చునే నిమ్మపండ్డువలె నల్లనిబొంపండు వాండురా ॥ ౪ ॥

మునుపటిగొల్లమాట:—వొరెవొరె ఆబాపణ్ని యేల వాకిలి విడిస్తివిరా, వానిచేత నేమైనా పరకాలు నాచుకొంట్టివో. దివాళికి గూకా, పొంగటికి గూకా, వుగాదికి గూకా, తలమూయ పాంతా, ఆముచ్చుబొంపందు రాని కొల్లై యిరగ్గొట్టగాని ॥ ౫ ॥

వొరెవొరె చినబొమ్మ యీపా యేంట్టిరా గుంవ్వు ॥ ౬ ॥

మఱొకండు:—వొరె వీండ్లె విద్యానస్తులురా ॥ ౭ ॥

మునుపటివాండె:—వొరె నిత్యాపస్తులా, అయితే నామీంద వొకపదం వింట్రా

౮. కూనలమ్మపెద్దకొడుకు గొల్లముల్లుగాండు, బోనవుటికి యిరుచుక తినేరా పోతరాజువలెను.

మాట:—వొరె చినమల్లుగ అల్లవాండె మద్దెల కొరుకుతావుండ్డాండె తమ అబ్బడితరమా ॥ ౯ ॥

వొరె వొరె అల్లవాండు నాగసరం మింగ్గుతా వుండ్డాండు గొంత్తున బడేనేమొ చూడరా ॥ ౧౦ ॥

వొరె అల్లవాం డెంద్దిరా అబక చాతం బట్టికిని వచ్చివుండ్డాండు ॥ ౧౧ ॥

వేఱొకనిమాట:—వొరె అది అబక గాదురా. తంబ్బురంటరా ॥ ౧౨ ॥

అమ్మతోడు తంబురా అది అట్లాం శెప్పరా తంబూరా ॥ ౧౩ ॥

వొరె వొరె అదెందిరా గణం మణం గణం మణం అనేది ॥ ౧౪ ॥

వేఱొకనిమాట:—వొరె అది తాళం రా ॥ ౧౫ ॥

యేమి ఆదితాళమా, అంద్కు మేముతాళం ॥ ౧౬ ॥

వొరె వొరె ఆమద్దెలలోనుండ్డె మాట్లాడువాం డెంద్రా ॥ ౧౭ ॥

వొరె ఆమాట్లాడు వాండ్లు వాళ్లుదా ॥ ౧౮ ॥

విద్వాంసుం డాడేమాట:—వొరె మల్లుగ, యేలినవారు కొలువై వున్నారు, మంచిసమయం దాన మడుక్కునేము విడువరా ॥ ౧౯ ॥

గొల్లమాట:—వోరి నీకు దాన మియ్యకుంట్టె నేమి మరొక బొంపండి కిచ్చేరు పోరా ॥ ౨౦ ॥

అట్లా యేల అనేవురా నీకు అమావాస్యనాడు కూడు వేశేము గాని విడువరా ॥ ౨౧ ॥

గొల్లమాట:—అయ్యా మీరు బాంపలేనా మాయింట్లో కూడు దినరో ॥ ౨౨ ॥

విద్వాంసునిమాట:—వోయి మేము బాంపలముగాదమవోయి మీయింట్లో కూడు దిండ్దుమా ॥ ౨౩ ॥

గొల్లమూట:—అట్లాం జెప్పవోయి, అయితే వోరె వోరె యీపట్టె నామాలబప్పనయ్యను విడునరా వోరె, అల్ల జుట్టువాండు వుండ్దాండె వాండు మాయావాది బాపలకొడుకు, కర్రలు యేశి యిరికించ్చి నడ్డి యిరగ వడ్డించ్చరా వోరి ॥ ౨౪ ॥

వా. అనిన విని వారి పారుష్యంబులు విన లేక కాలుష్యంబున దొమ్మి సేసి యొమ్ముగా నిలిచి దుముదారుగా నడచి యాగొల్లం బదంద్రోసి విచ్చన విడిగా వచ్చిరంట యెటు వలెను.

వా ఇవ్విధంబున వచ్చియచ్యుతవిజయ రాఘవధరాధినాథుని చెంగటంగూర్చుండి మంగళాశాసనంబు సేసిరంట యెటువలెను.

మంగళానిభవంతు అంగజసరూప! అఖండిత ప్రతాపోస్తు చండకర తేజ। దీర్ఘాయురస్తుతే దీనమందార.

వా. అని నానా ప్రబంధంబులుగా విద్యాప్రసంగంబు నడపించిరంట యెటువలెను.

శ్లో॥ ఔదార్య మంగనృపభంగ విధానధుర్యం
శౌర్యంచ ధైర్యమపి శౌర్యఫలాలనీయమ్
రూపం చ పంచశరవీరవిలోభనీయం
యస్యాస్త్యహో విజయరాఘవసార్వభౌమ ॥

చూర్ణిక. అయం కిల సకలమహీపాలమకుటోపలాలితచరణకమలయుగళో పీప్సేవ విశ్వవిశ్వంభరస్య, విభాషేవ భాషాపతే రనువాదఇవ రఘునాథస్య సంవాదఇవ సంవరణస్య స్రవాదఇవ భార్గవస్య ప్రతిచ్ఛంద ఇవ హరిశ్చంద్రస్య ప్రత్యాదేశఇవభరతస్య ప్రతిబింబమివ చంద్రబింబస్య మూర్తిభేద ఇవ కార్తవీర్యస్య వికల్ప ఇవ కల్పపాదపస్య ద్విరుక్తి రివ దిలీపస్య పునరుక్తి రివ పురూరవసో విరాజమానో, నకేవలం చంద్రఇవ శీతలః తపనఇవ ప్రతాపశీలో, నకేవల మింద్రఇవ భోగీ త్యాగీచ ధనదఇవ, నకేవల మనుకూలో రామఇవ కృష్ణఇవ దక్షిణనాయకోపి, ఇందురివ కువలయానంద

కరో నందకరణిఖిల పరితోషితగోపాలః, సంగీతసరస్వతి, సాహితీభోజ, సంగ్రా
మగాంగేయో వితరణజితరాధేయో విలాసినీజనమోహనరూపధేయో విజ
యసారథిభాగధేయో విజయరాఘవనామధేయో రాజాయ మధివసతి
రాజధానీమ్.

చూళిక—ఖమళవిలోచణ మధణే। యాంధకరఘుణ థోవ్వసాధసాయేసో
భాహాభళభళపద్దో। ఆరవికారయ వియయరాఘవో వియయా ॥ ౧ ॥

అపభ్రంశము—పుణు కావిగోడితుం హే। షష్ఠాణ మణేణ్ణ యాపు అసమాణు
తాయియ నిబ్భరవిరహా। స్పహావు మణ్ణారుదాసు భూపాళు ॥ ౨ ॥

ప్రాకృతము—భద్దం దేయు పుణేతుహా చంపయ గణ్ణప్ప యేసనంచాళో
హారిద్దణంయుతసజ్జపాల ఖుందింపిహా ఖాయు రాయగోపాళో ॥ ౩ ॥

పైశాచి—పారజోళ్ళ గుణసంతో బమ్హనహచ్చానపూళసద్దుమహాదానో
నాఠ్యవెన్ను సమానో ళోకపిళోకస్స పున్ననిముచందో ॥ ౪ ॥

శౌరసేని—విదరయసో నస్తోదిసో। జయయి సుహన్నణ్ణిదోయేసో
కణ్ణపకభత్తి సీళో ముణ్ణారుదాసో మహీపాళో ॥ ౫ ॥

మాగధ—పుశుళశరాశస శిరిశే రూవేణ హరియ్యమహిమాయే
దాణేహిం రాహేయే వియయయి గహుణాహశామిసంతానే ॥ ౬ ॥

దేశి—తిహుపణకర్తారు తుమం ధణేసుదాతారు గాణబయకారు
సమరహళబ్బళదునెదారు మహోదారు మన్నారు ॥ ౭ ॥

డిండిమము—కాంచిపల్ల ధవళగక్షకం। ప్రాంచదుచ్చస్తనద్వయం
కాచి దంబుజలోచనా। రఘునాథనందన నాథ తే తాప్యమ్ ॥ ౮ ॥

రూపకతాళము:——చందనాచలకందరోదర మందమారుతబృందపోదర
సంధ్యకోవిదసంధ్య సద్రసమండిలోచితకంఠళోజ్జ్వల ॥ ౯ ॥

వర్ణము—లలితస్వభావ కలితప్రభావ రిపుభంగకృతిచంగ రణరంగభీమ
దివప్రదానప్రదానప్రధావిప్రహర్షణోజ్జ్వలా విజయరాఘవధరాపురందరా

శ్లో. భునక్తు వసుధాతలం విజయరాఘవక్ష్మాపతిః
న్యసక్తు కవితాస్థితిం విజయరాఘవక్ష్మాపతిః
నయం వ్రజతు మానవం విజయరాఘవక్ష్మాపతి
శ్రియం భజతు సర్వదా విజయరాఘవక్ష్మాపతిః ॥ ౧౦ ॥

శ్రియం భజతు సర్వదేత్యత్ర లిఙ్ లోట్ తస్యప్రత్యయానాం విధాయకత్వాత్ స్వైరైశ్వర్యసిద్ధతయా పునర్విధానం కథం సిద్ధసాధనత్వాత్। విధేరజ్ఞాతజ్ఞాపకత్వాత్.

కిముచ్యతే హాం భుసక్తు వసుధాతల మిత్యత్ర "ఐంద్రంపదం భూమిగతో నభుంక్తే" ఇతిరఘువంశప్రయోగానుసారేణ ఆత్మనేపదే ప్రయోక్తవ్యే కథం పరస్మైపదప్రయోగః.

అత్రేవ ముత్తరం భుజోనవన యితి సూత్రానుసారేణ అనవనార్థే త్వాత్మనేపదవిధానా న్నాయ మాక్షేపః। నచ వాచ్యం। తర్హి తత్ర కాగతిరితి। అత్ర అనుభుంక్తే అనుభవతీత్యర్థః తథాచ న దోషః.

మాట:—అవునోయి యెషువంట్టి భ్రాంత్తుం డయినా యిషువలె భ్రమసు కొనునా। భుజిధాతువుకు అనుభవ మర్థ మని యెషువలె చెప్పచున్నావోయి ॥ ౧ ॥

వజ్రశుంఠ మల్లుభట్టిగాండు యేమోయి అనే అట్టు ఆయనా నాబ్రదుకు॥ యిషువంటి బ్రహ్మఘ్నో బ్రహ్మ కొడుకును యేమోయి అనవచ్చునా

వోరి నీవలె వృథయుతో బట్టి ప్రాయశ్చిత్తం చేసుకోకవుంటి నమరా ॥ ౩ ॥

వోరీ నీవు పుట్టి మూం డాయిత్తారాలు లేనిన్నటి సుకుపసవు। నావంట్టి యోగ్యుణ్ని జూచి యేమి వదరేవురా శునకం వలె। పాదరక్షలు తీసి రెండు ప్రహరింత్తుమో ॥ ర ॥

వోరి వృద్ధగార్దభమా। నోరుగల దంచున్ను నెత్తినోరు బెట్టుక కూయ వచ్చినాండవు। కపోలతాడనం శేతునో। త్వమేవ గార్దభః ॥ ౧ ॥ త్వమేవ శునకః॥ ౨ ॥ త్వమేవ సూకరః ॥ ౩ ॥

వా. అనిన విని నృపాలుం డే మనుచున్నాఁడు.

నాయనిమాట:—తాళరోయి యేలకూశేరు.

విద్వాంసుఁడు:—పః పః ప పరాకా। రాంరారాముని సిసిసిసీత యేంగావలెను

నాయనిమాట:—భళానోయి మంచ్చాక్షేపం। యేమి అంచ్చున్ను వుంటిమి యిటువంట్టి యెత్వమా నీవు.

వా. అని యొకనిం జూచి చేసన్న చేయఁగా నే మనుచున్నాఁడు.

మాట:—ఔ కుంభకర్ణునికి భీమసేనుండు యేంగావలె.

పాః పాః పాః పాః ప్రప్రప్రప్రతిబంధి పట్టుచున్నాండవు.

లయగ్రాహి.

భావమునవిన్నుఁ గులదైవతముగాఁదలఁచి సేవయొనరించు విబుధావళికి నెల్లన్ శ్రీవిజయులాభములు భూవిదితకీర్తులును దేవపతిభోగమును ధీవిభవముల్ దం

తావళిసమూహములు తావులతురంగములు కానలయు గ్రామములు వేనగలసొమ్ము
ల్రివిగడుఁగల్గుధరణీవలయమునందు నవ్వురావిజయరాఘవ మహీవరవరేణ్య॥౧॥
తావిజగజంపుపిగపూవులసర్తుల్లభుకు మోవిపలుగెంపుబుగుసావలునసొంపు
ల్రివిదులకింపనౌకతావి చురుకున్నరుతు మావుపయినెక్కి పురిలో వెడలిరాఁగా
నీవగలుమూచిచెలి రేవగలుఁజొక్కుచును బూవుజముదాడిదొరహేవళికిఁజిక్కె
న్నావెలఁదినేలుకొనరావలదె నీవు దయతో విజయరాఘవ మహీవరపరాకా-

క. భూతలమున శిబికర్ణులు, దాతలనే సుద్ది నున్నదబ్బఱ నిన్నుం
చేతఱ వదాన్యుఁ డెవ్వఁడు, రా తంజావూరివిజయరాఘనృపతీ.

వా. అని యీవిధంబున నానావిధలౌకికవైదికప్రసంగంబులు నడచుచున్న సమ
యంబునఁ బదమితేఁడు గడియ లయుగు మనెనంట యొటునలెను.

నాయనిమాట:—ఘడియ లడగరా.

అణ్ణాగళుమాట:—ఘడియారం ఘడియారం.

వా. ఆసమయంబున గడియారమువాఁడు వచ్చి గడియలు విన్నవించెనంట యొటు
వలెను.

శ్రీరాజగోపాలస్సహాయః। ఘడియలు యిరువయి.

వా. అనిన విని యవనీశ్వరుండు దిగ్గున లేచి యగ్గలికమీఱ మన్ననారుల సన్నిధిఁ
జేరి సన్నుతిచేసి పల్లవాధరలు గొలువఁ బల్లకి యెక్కి యుల్లంబు రంజిల్ల
మెల్లమెల్లన భేరీమృదంగపణవపటహముఖవాధకాహళదుందుభ్యాది వాద్యధ్వ
నులు దిక్కులుగాహింబులఁ బిక్కటిల్ల వందంబులు వందిమాగధబృందవ్యా
ద్యానవద్య గద్యపద్యాగానంబులును భూనభోంతరాళంబుల బోరుకలంగ
రాజాధిరాజులు కైజీతంపుపౌఁజులు నెన్నందగు మన్నెదొరలు నసమాన
సమానసాహసంబున మీరుహాసమువారును నర్వందుల్వఁగు విద్వత్కవులును
జాణలగుగాణలును బ్రవీణులగు వైణికులును నటచేటపీఠమర్ద విదూషకులుఁ
గొలువ నగరప్రవేశంబు నటించిన సమయంబున విలాసవతి వచ్చెనంట
యొటునలెను.

దరువు, సైంధవి - ఆదితాళము.

గజనిమ్మపండు చేకానుక పూని విజయరాఘవుని జేర విలాసవతి వచ్చె.

వా. ఈవిధాన వచ్చినవిలాసవతి దగ్గఱ నున్న యొకానొక హెగ్గడినిం జూచి
యేమనుచున్నది.

విలాసవతిమాట - వో యక్క మీరాయేలినవారిసనుయు మేమక్క, విలాసవతి వచ్చె నని విన్నపం శేయునక్క.

వా. అనిన విని యగ్గలిక మీరిన హెగ్గడికత్తె యేలినసామితో నేమనుచున్నది.

హెగ్గడికత్తెమాట - వో సామి యెవరో విలాసవతి యట వచ్చినానని యిన్నపం శేయును.

వా. అనిన విని యానీశ్వరుం డేమనుచున్నాఁడు.

నాయనిమాట - అవును మంచి దే పిలువవో

వా అనిన విని హెగ్గడికత్తె యే మనుచున్నది

హెగ్గడికత్తెమాట - రావో విలాసవతి యేలినవారు పిలిచేరు.

వా అనిన విని వారిజాక్షి చేరవచ్చి యే మనుచున్నది.

విలాసవతి - మొక్కేను మొక్కేను మా చక్కని మన్నారుదాస.

వా. అని యాగజగామిని విజయరాఘవధీరునకి గజనిమ్మపండ్లు కానుక యిచ్చిన నామేటి యాంబోఁటినిం జూచి యే మనుచున్నాఁడు.

దరువు - ఎవరింపఁగా వచ్చితి నెవ్వరిదానవు, జవరాల తెలుపవె జాగు సేయకను॥
నినుజూచినంతనె నను వలచల్లన ఖ్యాసి, వనజలోచన నీవు వచ్చిన పని యేమి॥ ౧॥
రాకేందువదన నీ రాక మాకెంత మేలు, చేకూర్పవచ్చిన చెలువుఁడ వో చె॥ ౩॥

వా అనిన విని యానవఁబోణి యే మనుమన్నది.

విలాసవతి చదివే పద్యం.

సీ. శ్రీరాజగోపాల శౌరి చెంగమ్మయు గరుడవాహన మొక్క కదలిరాఁగ
రాజచంద్రుని రాత్రి నాడబింబానన యంబాంతి నుతి మాచి యప్పుడు మిమ్ము
నారాత్రి కలలోన నక్కఱమీరంగఁ గలసినయట్లుంచెఁ గలఁగి మిగుల
వివాహంబు చేసాక్కి నుమని కాఁక మున్నక్కి మనను నీపైఁ జిక్కి మను నిహెచ్చఁ
బ్రాణవదమున నను బిల్చి పద్మగంధ, న్వాదుకీని దెల్పు మనుచును నను గఁబనిచెఁ
గాంతిమతి చెలువంబు నేమనిమీరఁ, విజయ రాఘవ శౌర్య వేశ్య వినుము.

వా. అని వెండియు నా చేరంజెట్టాన యానంఁజేంద్రాధిపునితో నే మనుచున్నది.

విలాసవతి చదివే ద్విపద

అయింతి మనువంతి యనుబంతి, కాముజూచికటారి కలికి మిటారి
ఘనవీను వేశి పంకజనృదుపాణి, వినుతికెక్కిన మొల్లవిరిఁబోణి యుల్ల
కనులాక్షి పాలింపు గజనిమ్మపండ్లు, వినులాంగిశిరములు విగళపరములు
కలకంఠి కళము చొక్కపుశంఖకాలము, చెలువకణ్ఠంబులు శ్రీనగ్గము లగు

హరిణాక్షి కెమ్మోవి యమృతంబు సేసి, తమకించుచుక్కడను నందమ్ముల నను
వామాక్షి ముక్కు సంపెంగ మొగ్గ సేక్క, భామిని నేత్రముల్ పద్మపత్రములు
కలికికన్బొమలు నంగజు విండ్లుగా నలు, జలజనేత్రముఖంబు చంద్రసమంబు
పొలియ్యలి ముంగురుల్ తుమ్మెదలు, నయ్యంగనకలాప మాలుపు యపోగడం
దానునేకుణ తనుకాంతిచేత, హేమసౌందర్యంబు నెపుడు జయించుం
గలకంఠి యూరువులు కాకరంబు సేత, లలిత నాభి సంపూర్ణలంబు మించుం
గిరిరాజగామిని కనుంగొనఁజేసిని, హరిణావిలోలంబు హరిణించు నాముం
గలికి నెమ్మనుటి చక్కదనంబుచేత, నాలశశిరేఖ [illegible] మించుం
దనుశీనాసిక తిలోత్తమకుచేఁ గాంచుం, గనుంగొనుచేత సు కేశిరాయున వహించు
నచ్చిగపూఁటబోలు [illegible] మల్లె, [illegible] కన గల్లద
పికిమా [illegible] [illegible], [illegible] చదివంగి నెన్ను
నంపుకొందంద్రాస్య జంత్రగాత్రములు. [illegible] వారుయందుఁగా నెన్ను
నవనవ్యాగిరిష్యముల్ [illegible], [illegible] నెన్ను
నెందిది నాలుకములు [illegible], [illegible] కేళికల్ విను సిందునెన్ను
ద్రాలు మహాస్తము లన ద్రాక్షాసింగిన్ను, [illegible] నెన్ను
మన్నావదాన నేసాటు లింకేల, నిన్ను యత్నించు నామనెందుయో నెన్ను

వా॥ అని మంకి ము నే మనుమన్నది

[illegible]

ఎక్కనానిరాయు [illegible] సిరిగాంచి, [illegible] యక్కనెలు॥౧॥
తమకు నాతిగల తొంటుపలు పూనే, [illegible] వాలు గాసి సేయుంగను॥౨॥
వెంటయింగి వెన్నెల వేడివెడల్ల మం, [illegible] చలితాపంగనుమాన్పరంబుఁగను॥౩॥
[illegible] పుష్పశరతాపి పడంచను, [illegible] దోమ్మ సేయుఁగను॥౪॥

వా॥ అని మాకిను నే మను మన్నది

విలాసవతి వదవే ద్విపదము

క. [illegible] గుణములు [illegible], [illegible] యింతులు గలరే
చెలువకు నీవే తగుదువు, [illegible] నాయింటి సేక తగును సరేంద్రా.

వా॥ అనిన విని యుక్షనేశ యుయుదనాయచనాగచనావిలాసవతి యగువిలా
సవతినిం జూచి యే మనుమన్నాఁడు.

నాయకుండు చదవే ద్విపద.

చెలువ మన్నాను జెంగనల్లు, పూఁగుఁ దేజి పక్కి. పావలుదు రాఁగ
సేవింపుమను పట్టి చంతి రాజసము, సౌవర్ణ మగునొక్క సౌధంబునందుఁ

బ్రతిలేని రతినంపుబ్రతిమన మించు, నతివ నొక్కతెఁ జూచి యచ్చెరువంది
యేరాజకన్యయో యీరాజవదన, యారారయొయ్యారమయ్యారె యనుచుఁ
జాల నామదిలోన సంతసం బంది, బాలికామణివయి బాళి దలిర్పఁ
బరఁగుగోపాలుని ఫాల్గునోత్సవము, నెఱవేర్చి తగువారి నెమ్మితోఁ బనిచి
యింతినిం బెండ్లాడ నేఁగోరియుంటి, నింతలో వచ్చితి విందీవరాక్షి
యిద్దతికోరికె లీడేర్చె ననుచు, ముద్దియతోఁ దెల్పు మోదంబుమీఱ.

వా. అని యాభూభరణుం డాభరణాదుల బహూకరించి పంచినఁ జంచలాక్షి యే మనుచున్నది.

విలాసవతి చదివేపద్యము.

క. స్వామీ నీతోఁ దెల్పిన, యీమాటలు రాజచంద్రుఁ డెఱుఁగకయుండన్
నీమంత్రుల నట పంపుము, తామనమున కింకఁ దెలియ తాళదుసుమ్మీ.

వా. ఇవ్విధంబున నవ్విలాసవతి యన్నరనాథునితో విన్నవించి మగుడి వచ్చు సమయంబునఁ గాంతలమేలుబంతి యైనకాంతిమతి మకరకేతుకిరాత దురాసదశరాసనటంకార హుంకారంబు సైరంపలేక చంచరీకఝంకారంబు వారింపలేక కీరంబుల దాగి మీఱలేక ఘనడెందంబునం గందళించు కుందుఁ దీర్పనేర్పరి గాక యీచందంబున నిందుకందర్పమందానిలాదుల దర్పంబునఁ గదా యని తన వీఁక విడువలేక కాఁకలఁ బెట్టు రాకానిశాకరుని స్వకీయహృదంతరనిరంతరితనిశిత శరనికేతనుని మకరకేతనుని నిందించె నఁట యెటునలెను.

కాంభోజి రాగము - అటతాళము.

పదరెదవదేఁగ వెన్నెలరాయ, పదరెద వదేర నీకు నే పగదాన నఁటరా।
బెదరించేవేమిరా విజయరాఘవేంద్రుని, మునమునఁ దోడ్కొనియి దెచెలివచ్చీని॥
నామాటవినురా కల్వలరాయ, నామాటవినురా యోరినీకు మోమోటలేదా
రామా పాంచాలునిరఘునాథనయుని, బ్రేమతోఁ దోడ్కొనిరామయిదె వచ్చీని॥
చెనకేవదేరా వెన్నెలరాయ చెనకేవదేరా, నీవు నాపైఁ గినుక సేయుదురా
మనసిజాకారుని మన్నారుదానుని, వనజాక్షి తోడ్కొని వచ్చీని యింతలో॥పద॥

వా. అని మఱియు నేమనుచున్నది.

కవి. చెక్కిలి నొక్కుచుఁ జిన్నిచన్నులు చీరిపుక్కిట విడె మొసంగి బుజ్జగింపుచును
అక్కునఁ గదియించియుంగజకేళినిసన్నుఁగ్రిక్కునఁ బైకొరా కాఁకదీఱఁగను॥౧॥
ముచ్చట మీఱంగ మోవి యానుచును, దచ్చననగ బాలఁ దమిహెచ్చనిపుడు
అచ్యుతవిజయరాఘువ యాదరింపుచుఁ, బచ్చవిల్తునికేళి బాన నన్నేలరా॥౨॥

వా. అని పలికి కాంతిమతి చెంతనున్న యింతులతో నేమని యాలోచన చేయుచున్నది.

ద. పంతములు పల్కఁగాఁ బలుమఱు మనతోడఁ గాంతుని దెచ్చునా కాంత యీ వేళ
దొరకునో దొరకదో తొయ్యలికి సముఖంబు దొరకిన మనసిచ్చి దొరమాటలాడునా
మచ్చరంబున నద్దిమగువ లీమాటలు అచ్యుతవిజయరాఘవునాలకింపనిత్తురా॥

వా. అనిన విని వనజముఖితో సఖులు లేమనుచున్నారు.

ద. తలిరుఁబోణి యింత తామసించినపుడె, చెలువనీతలఁపెల్లఁ జేకూడె నమ్మ॥౧॥
మంచియుపశ్రుతిమగువరో వినవయ్యె నెంచిన కార్యంబు నిదిగో ఫలియించు॥౨॥

వా. ఆసమయంబున మన్నారుదాసభూపాలుని రూపరేఖావిశేషంబులు గనుంగొని యనన్యజన్యజన్యాపన్యధీనస్వాంతయై కాంతిమతీకాంతకు సమాగమసంతోషంబు సూచించు ధీచమత్కృతిం గనుపట్టఁ జట్టుఁగైదువజోదు పట్టంపు రాణిగ్రమైన శోణాంభోరుహాకీరవాణి మురువుమీఱ నెఱుకతయై వచ్చెనంట యెటువలెను.

ద. చెలువ మన్నారుదాసుపై వలపు నిలువలేక, కలవరింపుచునున్న కాంతిమతికిఁ।
దలఁచినతలఁపెల్లఁ దార్కాణగాఁ దెల్పు,నల చెంగమ్మ యెఱుకచెలువయై వచ్చె॥

ద. వచ్చె నెఱుకత హెచ్చుసొమ్ముల వన్నె మిన్నగ మెఱయఁగ,
మెచ్చుగా నల కాంతిమతికిని మేలుగా గుఱి దెల్పుచు ॥౧॥

వా. ఇవ్విధంబున వచ్చిన చెంచుమించుఁబోఁడినిం జూచి వెచ్చెలి సంతసంబునఁ గాంతిమతికి నేమనుచున్నది.

చెలికత్తె చదివే ద్విపద.

విను కాంతిమతి యొకవింత యీ వేళ, మినుకు బంగరుచాయ మెఱయు నెమ్మేను
నుపాణిముత్యాల సొబగుకమ్మలును, గప్పురా జిగిమించు కస్తురిబొట్టుఁ
బలుచని చెక్కులు బటువుపాలిండ్లుఁ, జెలువైన కెంగేలఁ జెలఁగు బెత్తంబు
జాఱుకొప్పున నొప్పు సంపంగిసరులు, సారమౌ వజ్రాలసందిదండలును
బటువుముత్తియముల బన్నసరాలుఁ, గటిని ఘటించిన కనకాంబరంబు
వితులచెందును నెమ్మిపింఛంబు మెఱయ,నురమున బురుకనిహారాయలుగాఁ బూని
తలఁపులోనర్థంబు తార్కాణగాఁ గఁ, దెలుపు మటంచుఁ బ్రార్థింపఁగా జనులు
ఎఱుకత యొక్కతె యిదె రాజవీధి, నొఱపుగా వచ్చుచు నున్నదో యమ్మ.

వా. అని విన్నవించిన వన్నెలాఁడినిం జూచి కాంతిమతి యేమనుచున్నది.

కాంతిమతిమాట — ఓవాలుగంటి యాచెంచుమించుఁబోఁడి నాపాలవెలయు గోపాలునిపట్టంపురాణియే చెప్పదు. ఇప్పుడు గ్రక్కునఁ దోడి తేవే.

వా. అని పలికినఁ గలికిపలుకులు విని యోజనగంధి యెఱుకతెసరసకు మరలి మగిడి వచ్చి యేమనుచున్నది

చెలికత్తెమాట — గావే యెఱుకలమచ్చెకంటి మానెచ్చెలి పిలిచీని.

వా. అనిన విని యామిన్నులాఁడి యచ్చటికి వచ్చె నట యెఱుకతెయును.

వా. ఎఱుకగత్తె వచ్చిన యాకలికికిలకిలారావను జూచి కాంతిమతి సంతసంబున నేమనుచున్నది

ద. సంపంగినూనెటలో సొంపొందు కేశపాశమో, ము పొందు నీవట్లు మేలుదెలుపవో।
కొమ్మ నిన్నుఁజూచెఁ జెంగల్వ తెలుపుమయ్య, నన్ను నీవెవరవు యోసతీవను।
కెంగేలు నీవిపుడు గీలించు గ్రహంబు, చెంగోలునవెఁ దోఁచె బంగారుతల్లి॥

వా. అనిన విని యోనాగవరానన తెలివిగాఁ దానెఱుయు నెఱుపు లేమని తెలుపుచున్నది.

ద. గాకాసిరాయులఁ జీకాకుచేసిన, రాకొమరునియింట రాజించియుంటివి ॥౧॥
దుండి యొంబడి పొందించిఁ జెండాడిన, దుండగీనివీట మెండుగానుంటివి ॥౨॥
గోలుమిన్నక్క సదారకిగ్రపురాకిపుడు, నెఱుగుచున్న గదానువీటనిపుడున్నాను॥

వా. అనిన విని యన్నారీమణి మన్నారుదాసనాథుమనోనాయకత్వసంబున సంతసించి రంగంబున సంతసంబంది భ్రూలతారాధ్యగర్వకారాదులై చెలంగు నాంగికానుభావంబులును శృంగారసూచకంబులైన వాచికానుభావంబులును వెనరఁ జేయుచున్న యుంటియుం జూచి చిఱునవ్వు నవ్వి యగ్గలం బౌవసిగ్గువఁ గించిదవనతవదనయైన చంచలాక్షిని జూచి యాచెంచుమించుఁబోఁడి యేమనుచున్నది.

ఎఱుకతెమాట — యెంగభూషు గౌగభూషు గోనాభూషణగె దండి, నీవు తలంచిన తలంపు నీవు తలంచినతలంపు నిజముగా జెప్పనే నిజముగా జెప్పనే, నిక్కముగా జెప్పనే, తార్కాణగా జెప్పనే, తార్కాణగా జెప్పనే, దండి, అమ్మాయమ్మ అమ్మాయమ్మ మాయగానికి నాయకనికి బువ్వదేవే బువ్వ దేవే, అప్పగుడిసూడ మొంటోలో ముత్యాలు దేవే ముత్యాలు దేవే, దండీ

వా. అనిమెఱుకల మెఱుంగుఁబోఁడి తనశిష్టాభీష్టదేవత నేమనికొనియాడుచున్నది.

ఎఱుకతెమాట — శ్రీరాజగోపాల, ద్వారకానాథ, బంగారుమన్న, శంగమార్తాండా, శంఖాలంకార, నందనరావది, నల్లనిదేవర, గొల్లసామి, చంపకవనవాస,

సంపంగిరాయ, విజయరాఘవనరేశ, విజయసహాయ, నీవే నేనయి, నాతలంపున నిలిచి, నాకలికి తలంచినతలంపు, నిజముగా, బలుకనయ్య, నిక్కముగా బలుకనయ్య, తార్కాణగా బలుకనయ్య.

వా. అని మొలకలబుట్ట చేపట్టి రాజచంద్రునిపట్టి చేపట్టి యేమనుచున్నది

అమ్మాయన్న, అమ్మా యన్న రేయిసూపు రేయిసూపు రేయిసూపవే దుండి, దసముగల శయ్యే, దాన్యము గల రెయ్యే, బంగారు శయ్యే, [illegible] ముల శయ్యే దుండి, అటునిటు సూచక నేనెప్పుగురిపూంకొని వినవే పూంకొని వినవే దుండి, కంప్లెంటి [illegible], కడుపంటి కాముల, కంటెంటి [illegible] రెండే వాంఛ.

వా అని మఱియు నేమనుచున్నది

ద. మదిరాక్షి హెచ్చుతలంపు నాగరికమంచితివి, అదినీకు (గా) నెవనితో యెఱుగచెప్పవే॥
అలరువిల్కాని … వుండునీకు జేరి, గెలిగింతునిక … రావు॥

మొలకలమాట — అమ్మా యన్న, అలాం దేవమువారం … అడిగెనే, అటం దేవమువారం … అడిగనే, అయితే … దుండి.

ద. జనియించి … వాడు, … వాడు॥
మున్నటి ఘనరయందు ముచ్చిగలిగినవాడు, … బరిగినవాడు॥
కనకగర్భాంబుజ … దేవికి … చనుబాలు గ్రోలినవాడు॥3॥
ప్రసిదింగ … వాడు।
వేయాఱు … వాడు।
అట్టి … వచ్చినే।

వా. అని పలికి యా కలికి చిలుకలకొలికి … చెంది యాయాగ … దేందిర … సమాన … యగు … వచ్చి యేమనుచున్నది

కళ్యాణి రాగము - ఆది తాళము.

పలియించె నీకొక్క భామరో నేడు, చెలువము … దానుందు పలియా చెండ్లా [డునే.

వా. అని మఱియు నేమనుచున్నది.

కళ్యాణి రాగము - ఆదితాళము.

వినులవిందాయె విజయరాఘవుని మాటలు,
మానవతినో వినుము మనసు చల్లనాయెగదే।

చక్కఁదనంబునకు సాటి యెవ్వరు లేరు, ప్రక్కకు వచ్చెను పణఁతి నగవనేలె
చెక్కిలి నొక్కి నేను జేరి చనవునఁ గూడి, అక్కఱతో నన్నాదరించెవననే
కప్పుని మోవాని కౌఁగిట బిగియించి, కొమ్మవిరుల దువ్వి కొప్పు సవరించి।
ముమ్మడించిన ప్రేమతో ముద్దుఁ బెట్టి, యెమ్మెకాఁడుని న్నంతైనలాలించేన ననే.

వా. అనిన విని కాంతిమతి యాయింతి నే మని యుపచరించుచున్నది.

కాంతిమతిచదివే ద్విపద.

నీవను తేప యోనెలఁత గల్గఁగను, నీవిరహాంబుధి నేనీఁదఁగంటి
వనిత నీవనెడు సర్వాంజనం బొదవఁ, దన ప్రియుం డనెడు నిధానంబుఁ గంటి
లలన నీ నను కల్పలతిక గల్గఁగను, దలఁప నాదు మనోరథఫలంబు దొరకె
కలికి నీవనియెడి కలశాబ్దిలహరి, గలుగ వాగమృతంబు గలిగె నాపాల
ఉచితోపకృతికిఁ బ్రత్యుపకృతి యొల్లు, రచియింప నేస్తునే రాజీవనయన
తనవద్దనుండెడు తరుణులలోన, నెనరైన నీవంటి నెచ్చెలి గలదె
ఇంకొకపారి నీ వీపల్కు లెల్లఁ, గొంకక తెల్పవే కొమ్మ నాతోను
మన్నారుదాసుండు మన సిచ్చి నీవు, విన్నపించిన దెల్ల వినియెనా నేఁడు.

వా. అని నెచ్చెలితోడ ముచ్చట లాడుచు నచ్యుత విజయరాఘవసార్వభౌముని యాప్తజనాగమనంబుఁ బ్రతీక్షింపుచు వారిజాక్షి యున్నయనంతరకథాసంవిధానం బెటువలెను.

కవివచనము పద్యము.

చ. ఎనయఁగ నవ్విలాసవతి యింపుగఁ బల్కినయట్టి పల్కులె
న్మనసున మాటిమాటికిని మానిని చెల్వమొ ప్రేమ నెంచుచుం
గనకవిభాంగి కాంతిమతి కన్నులఁ గట్టిన యట్టు లుండఁగా
మనసిజబాణవర్షములు మన్నరు దాసుఁడు నోర్వ కిట్లనున్.

భైరవి రాగము - ఆదితాళము.

చాలా దయవాఁడని సరగున నన్నేలుకోవే,
యేలనే యీమోడి యెలనాఁగ నీకిపుడు ॥ ౧ ॥
చక్కని మోవి యొసంగి చవులఁ దేలించితే,
చొక్కమా మురువు ముత్యములు సుదతి యిచ్చెనే ॥ ౨ ॥
గారవంబున నన్నుఁ గౌఁగిటఁ జేర్చితే, నీరాజదుప్పటి నెలఁత యిచ్చెనే ॥ ౩ ॥
పచ్చవిల్తునికేళి బాగుగఁ గూడితే, పచ్చలపదకంబు భామ యిచ్చెనే ॥ ౪ ॥

వా. అని మఱియు నే మనుచున్నాఁడు.

ముఖారి - అటతాళము.

వన్నెలాఁడి నీమీఁదివలపు నిలుపలేనే, యెన్నరాని దయనేలవే మగువరో।
బొమ్మరమ్ముల వమ్ముఁజిమ్ము చన్నులముద్దు, గుమ్మనాఱొమ్ము గుమ్మవే మగువరో॥
అలరువిల్తుని కేళి వెలయింపవే నన్ను, కలికి విజయరాఘవుండనే॥

వా. అని మఱియు నే మనుచున్నాఁడు.

పదము - సావేరి రాగము - దరువు.

గద్దఱి చిలుకలు గద్దింపుచు పదరీని వద్దని పలుకవె ముద్దుగుమ్మ। యీ ప్రొద్దు నిద్దుర కంటికిరాదే॥

తుంటవింటి యొంటరి నావెంట నంటేని। కెమ్మోవిపంటిమొనకు నంటు సేయవే యోవాలుగంటి నీజంటఁబాసి యొంటినుండనే॥

ప్రతిలేనిచిలుక పలుకులు పలుకవె నాతోను, రతిరాజసముండ నిసట్టి రఘునాథతనయుండనే॥

కంజాక్షి చూడవె కరుణించి నెనరుతోఁ, దంజపురమేలేటి దానశూరుండనే॥

బంగారు గిన్నెలవంటి బటువైన పాలిండ్లు పొంగుచుఁ బాలింపవే పొలఁతి విజయరాఘవుఁడనే॥

హాగువుగ నన్నేలు ములుకలేల నేసేవు మరునికేళి ననుంగూడవే మగువ నీదాసుండనే॥

వా. అని మఱియు నే మనుచున్నాఁడు.

కవి. చానరో నీదుచక్కఁదనం బెల్ల వీనులవిందుగా వినుచుఁ జొక్కితినే।
తేనెలుగులుకునీ తేటైన కెమ్మోవి, పానకము దయసేయవే బాగు మీఱంగను. 39

వా. అని మఱియు నే మనుచున్నాఁడు. నాయండు చదివే పద్యం.

సీ. పలుమాఱు పిలిచినా పలుకక యున్నావు పంతమీ వేళనా పద్మగంధి
యెంత నే వేఁడినా యొలమితోఁ జూడవు సరస మీవేళనా సన్నుతాంగి
చేరి నే మ్రొక్కినా చేఁదీయ వదేమి నవ్వు లీవేళనా పువ్వుఁబోఁడి
కదియ నే వచ్చినా కౌఁగిలింప వదేమి యలుక లీవేళనా జలదవేణి
తరుణి నీదాసుఁడను మను దయను నన్ను, సేవసేయింపఁ మక్కోరాదె చెలియనీవు
మరుఁడు దండెత్తె నామీఁద మగువ నీదు, చరణపద్మంబులకు నిదే శరణుశరణు.

వా. అని మనుజవల్లభుం డుల్లంబునఁ గలంక మల్లడిగొన నల్లతాంతభల్ల నిశితశర పరంపరల సైరింపలేక విరహాం బోఁపలేక మిఱుంగుసూరెపుటంపు టూరఁ గుస్తెఁ జేరి దురనగా హామోహపారవశ్యంబున నుండు సమయంబున నాయం బుజాక్షులు తమలోఁ దాము సైఁగల నన్నల నే మనుచున్నారు.

సావేరి రాగము - అట - దరువు

ఎలనాఁగ నారాధి తెరఁగారా విభు మోహంబు, వెలఁది నారాచితి నెంతనింతాయెనమ్మ॥
నలినాక్షి వింటివా నాగుసిపలుకులు, అలివేణి వింటివమ్మా అందంబుగాను॥౨॥
అందచందంబులు నాటపాటలు చేసి, సింహమధ్యమ నన్ను హెచ్చులపమ్మ ॥ ౩ ॥
ఇంపుగ పొందుగా నెలఁగనిచందాన, నెంతో యుఁజ్జ్వలమా కాంతపై నుంచె ॥ ౪ ॥
వారుచేనారు తోడ్కొనిపోయని, వెలఁది యిటుకంటి నిటుకంటి వమ్మా యెందెన ॥ ౫ ॥

వా॥ ఆ సమయంబున మన్నారుదాసభూపుని జెంగటికిఁ జక్రధరచర్యులగు శ్రీశ్రీనివాస తాతయాచార్యస్వాములు విజయంచి రట యటుపలెను.

ద. ముఖసదనభాశక్తులు మా త్యాగలకుఖ్యాయు, సకలేపిని పేనాంజయంటయువెచట్లు।
హాసమొందు నాడపే యుద్భుతశ్రమలలసీకుఁదిరుమల శ్రీనివాస దేశికులు వచ్చి.

వా. ఈవచనంబున వచ్చిన యాచార్యులు శిష్యుని సంరక్షించవలెనని యాచం వసగంధులుం జూచి యోగుని యుంపశిచ్చేరు

ఆచార్యులు చదివే పద్యం

సీ. ఎప్పుడు వచ్చినా యదుకుగాఁగ నని వచ్చి పాదముల్ సేవించి భక్తిపూర్వ
గవంపి యొసఁగుదు గిట్టి యుప సుంది సమ్ముఁ బూజించుము నప్పిరాజ
నేము వెగ్గలరాఁగ నెంతోయుఁ బ్రేమచే నదుకుగా రాష్ట్రి హృదయము మీమ
చెంతఁ గాన్పించిన సంతోషము సుమారంగఁ బలుకకయున్నట్టి భావమేమి
మన్నారుకరాష్ట్రంబు సుహేముదాన, మునకసాధ్యంబు లెవ్వి యుమాహేనిగల వె
మునసులో వెలు నున్నట్టి యది యదేమి, తెలియఁగాఁ బల్కు గిన్ను యోచెలువలార

వా. అని యాచరిచ్చిన శ్రీనివాస తాతయాచార్యులతో నామెచదివె తేమను మన్నారు

ముఖారి - ఆది - దరువు

ఏ కాంతలో కాని యే కాంతమొకటి, నా కాంతునకుఁ దెల్పనింపుఁజూసె.

వా. అనిన విని యనేకావిసంబద్ధ గురురాయుప్రభద్రంబు విశేషయుండగు శిష్యుని మనమిడు సుష్ఠింపఁగు గ్రహించిన నాముహోశ్రప్రభావం చెప్పు విద యుగాయాయశ్వర్యంబు శుభకరం బెనగునట్టి వివాహంబునఁ గలంక లేక తెలిపి పొందె సుందరాంగమునకు చెంతంబున నాంతరంబు గంథలింప నా సుకుమారాంగికి సంరక్షణం బాచరించి యోగము నుంచలించలేక యున్నవచనంబులఁ జూచి ధీరాలపి మెఱయు నాచార్యులే నుమన్నారు.

వా. ఆచార్యులు చదివే ద్విపద.

మన్నారుదాన నీమనసు నేఁ గంటి, విన్నఁదనం బింక విడువుము నీవు
కలికిపై వలచిన కారణం బేమి, తెలిపెద విను తేటతెల్లమిగాను
ద్వాపరయుగమున వచ్చిచంద్రుండు, గోపాలుచెంతకుఁ గుతుకంబుమీఱ
రవిశశినేత్ర, శ్రీరమణీకళత్ర, వివరింతు వినుము నావిన్నపం బొకటి
తరణికుమారిపై తగు కళిందజను, బరిణయంబైన యప్పుగిదిని నాదు
చిన్నికొమార్తను చేకొనిరెండు, కన్నులు సరిగాను కనుఁగొనవయ్య
అన విని గోపాలుఁ డాచంద్రుఁజూచి, నెనరున నిట్లను నీదుచెల్లెలిని
వేడుకతో మేము పెండ్లాడ మేన, గోడలయ్యెను నీదుకూఁతురు మాకుఁ
గలియుగంబున యశోగరిమచే ధరణిఁ, బొలుపొంద రఘునాథభూనాథమణికి
విజయరాఘవుఁడన విఖ్యాతిగాంచి, ప్రజలెల్లఁగొనియాడఁ బ్రభవింతునపుడు
తనరెడు దక్షిణద్వారకాస్థలిని, జనియింపుదువు రాజచంద్రుండ వనఁగ
నపుడు నీకన్నియ నమరఁ బెండ్లాడి, యపరిమితశ్రీల నలరింతు ననియెఁ
గావున విజయరాఘవ వత్స నీవె, భావింపగాను గోపాలదేవుఁడవు
చంద్రుండె యారాజచంద్రుండుగాన, సాంద్రమోదమున నాజననాథుతను
అతివలమేల్బంతి యనఁదగుకాంతి, మఱిఁ బెండ్లి సేసెద మనుజేంద్రనీకు
నరగున నారాజచంద్రునకేము, నిరుపమంబుగఁ జల్పి నీగుణావళులు
తనయపెండ్లికి ముహూర్తమునిశ్చయించి, మనసుఁరంజిలనిదె మరలివచ్చెదము.

వా. అని పలికి యయ్యాచార్యసద్యుండు విజయరాఘవమహీకాంతుని యంతరంగంబునకు సంతసం బొనరించి బంగారు టనముల రంగారు వింతవగపనుల దంతపుపల్లకి యెక్కి చెంతలను శ్రీవైష్ణవశ్రేణులుగొలువ నగ్గలం బగుహెగ్గాళెలు దిగ్గగనంబులు నిండ ముందుగా మ్రోయ సువర్ణదండరంజితంబు లగు వింజామరంబులు వీవ నిస్తంద్రచంద్రమండలరాజమానంబు లగువాజపేయచ్ఛత్ర శతంబులు వరుసగా నిరుగడల ధరింప సుగంధఘృతధారాపూరితంబులైన దీపికానికరంబులు పరిచారకప్రకరంబులు కరంబులం బూని క్రందుకొని సందడిగ నడవ మాపాలవెలయు గోపాలుం డీమహామహుండే యని యాబాలగోపాలంబును నందంద వందనంబులుసేయ నానందింపుచు సకలవైభవసాంద్రుం డగు రాజచంద్రునివాజాగంబునకు వచ్చునవసరంబున రాజచంద్రుండు నెదురుకొనవచ్చె నంట యెటువలెను.

సారంగ రాగము-అటతాళము.

రాజాధిరాజులు తమణతోఁ గొల్వంగ, రాజచంద్రుఁడు వచ్చె రాజసం
బునను ।

వా. ఈరీతి నెదురుకొన్న యారాజచంద్రుండు హృష్టాంతరంగుం డై సాష్టాంగ దండప్రణామంబు గావించి యర్ఘ్యపాద్యాదుల బహూకరించి యంతఃపు రంబుఁ బ్రవేశింపఁ జేయించె నట యెటువలెను - - - - - -

వా. తదనంతరంబు ముదం బంకురింపఁ జెలువుమీఱఁ గులకాంతలుఁ దాను బహువిధోపచారంబు లాచరించి కాంతిమతిచేతి మ్రొక్కించిన నక్కన్యా రత్నంబునుఁ జూచి యాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులు చదివెడి పద్యము.

క. విజయమునఁ గరుణచేతను, విజయుని రాఘవునిఁ బోలు వీరవరు నీ న్నీ రజముఖి వివాహమయ్యెదు, సుజనులు గొనియాడునట్టి శుభములుగలుగన్.

వా. అని దీవించిన యాదేవతావైభవుం డగునాచార్యవర్యునిఁజూచి రాజచం ద్రుం డేమనుచున్నాఁడు.

రాజచంద్రుఁడు చదివేపద్యము.

క. దేవర యిటు విజయించిన, భావం బిదియేమి తెలియఁ బలుకఁగవలయున్ సేవకుఁడఁ గాన నిప్పుడ, కావించెదఁ గోరినట్టి కార్యము లెల్లన్.

వా. అనిపలికిన రాజచంద్రునితో నాచార్యు లే మనుచున్నారు.

ద - శంకరాభరణము-ఆదితాళము.

వినుము రాజచంద్ర మావిజయరాఘవుండునీ, తనయను బెండ్లాడఁ దలఁ చినాఁ డివుడు ॥ ౧ ॥

ఈపెండ్లి చేకూర్ప నేము వచ్చితిమి, రేపు ముహూర్తమ్ము నీపుత్రినిమ్ము ॥ ౨ ॥

వా. అని పలికి యామన్నారుదాసుగుణము లే మని వర్ణింపుచున్నారు.

ఆచార్యులు చదివే ద్విపద. [డు

వినురాజయతఁడుమా ప్రియ శిష్యుఁడగుచుఁ, దనరును మన్నారుదాసాహ్వయుం
చిన చెన్నయాహ్వయుక్షితిగోప్తనప్త, ఘనుఁడచ్యుతక్ష్మాకాంతు పౌత్రుండు
రఘునాథమేదినీరమణుపుత్రుండు, మఘవసమానుండు మహితవైభవుఁడు
సాహితీభోజుండు సంగీతవేది, బాహువిక్రమశాలి భాసురశైలి
చాతుర్యధుర్యుండు సర్వార్థదర్శి, జాతివార్తలమేటి సద్గుణపేటి
స్వపరజనత్రాత సంపద్విధాత, విపులకీర్తివిహారి విమతవిదారి
తనరుషోడశమహాదానదీక్షితుఁడు, అనిశంబు లక్షవిప్రాన్నప్రదాత
మనసిజాకారుండు మానధనుండు, వినయాన్వితుఁడు కవిజనపోషకుండు
నీతికి మనురాజు నేర్పరి మిగుల, దాతలరాయుండు దాక్షిణ్యశాలి
మాటలమంచి ధర్మప్రవర్తకుఁడు, నాటకపరితోషి నతజనపోషి
ఆజానుబాహుండు నచలధైర్యుండు, రాజరాజనిభుండు రాజప్రభుండు

చూడఁ గల్గినవాఁడు చుట్టాలసురభి, యాడితప్పనివాఁడు న్యాశ్రితానుఁడు
రసికుండు నెఱజాణ ప్రాబంధికుండు, నానవరియుత్సాహి యుచితజ్ఞుఁ డరయ
రామాయణాదిపురాణపారీణుఁ, డామోదసంధాయి యఖిలాతిశాయి
శ్రీరాజగోపాలసేవాపరుండు, వీరాధివీరుండు విజయరాఘవుఁడు
అతని గుణంబుల నభినుతింపఁగను, జతురాస్యునకు నైన శక్యమే జగతి
అటువంటి మేటి నీయల్లుఁ డైనపుడె, యిటువంటి భాగ్యంబు నెవరికిఁగలదు.
వా. అని మఱియు నే మనుచున్నారు.

ద - మధ్యమావతి - జంపెతాళము.

ఈపూర్వవృత్తాంత మీవు దెలియుదువె, యోపార్థివచంద్ర యుచిత మీతలంపు ॥ ౧ ॥

కులమును శీలంబు గుణము రూపముఁ జూడ, కళావతిసుతునకు నీ కన్నియ కమరు ॥ ౨ ॥

ఏమాన తిచ్చినది యితవుగా మదినెంచి, ప్రేమ నీకూఁతురికిఁ బెండ్లొనగూర్పు ॥ ౩ ॥

వా. అనిన విని రాజచంద్రుఁ డే మనుచున్నాఁడు.

దరువు - ఘంటారవము - ఆదితాళము.

పదివేలసతులలోఁ బరఁగినవాని, హృదయము నాతనయపైని నెనయంగాఁ జేర్చునా.

ముఖారిరాగము - అటతాళము.

ఎలమి సవతులలోన నీచిన్నపడుచు, చెలువునిమనసురా సేవచేయనేర్చునా.

కేదారరాగము - అటతాళము.

కలనైననీమాట కాదన వశమా, తెలుపందగినవిధము తెలిపితిఁగాని.
వా. అనిన విని శ్రీనివాసతాతయాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులు చదివే పద్యము.

సీ. విజయరాఘవమహీవిభునిగుణంబులు వినుతింప నలవియే విభువతంస
కామినులెందఱు గలిగిన నందఱి సమముగా నేలెడు స్వామి యతఁడు
పసిబిడ్డ యౌవన భావంబు రంజిల్ల దిద్దుకో నేర్చిన ధీరుఁ డతఁడు
చనవిచ్చి నడపినా శాశ్వతంబుగ నిల్చు నితరరాజులసాటి యెంచనేల
ప్రేమతో దుతి నేఁబూని పెండ్లిసేయ, సవతులందఱు నీపుత్రిసాటి యెవ్వ
రింక నాలోచనలు మాని యిపుడు సుతను, విజయరాఘవునకు నిమ్ము వేడ్క మీఱ.
వా. అనిన విని రమణీయగుణసాంద్రుం డగురాజచంద్రుం డాచార్యవర్యునితో నే మనుచున్నాఁడు.

రాజచంద్రుండు చదివేద్విపద.

ఔనయ్య మీరిటు లానతీయంగ, నే నుత్తరం బీయ నెంతటివాఁడ
స్వామివారు తనకు సకలభాగ్యములు, వేమాఱు చేకూర్చు వేల్పువుఁగాన
నాముద్దుపట్టిని సరసతు లెంచఁ, బ్రేమ మన్నరుదాసవిభునకు నిత్తుఁ
బొంతనంబులు చూచి పుత్రికామణికిఁ, గాంతిమతికిని లగ్నము నిశ్చయించి
పెరిమమీఱంగ మీరె పెండ్లిపెద్దలయి,యిరవొందఁ బెండ్లిసేయింపఁగావలయు

వా.అని పల్కిన రాజచంద్రునితో నాచార్యశిఖామణి యేమనుచున్నాఁడు.

ఆచార్యులు చదివే పద్యము.

గీ. మన్ననారు రథోత్సవమహిమ తేపి, వేడ్కఁగావించి యెంతయు విభవమలర
వినుము నిశ్చయ తాంబూల మొనరఁ జేయ, నీదునగరికి వత్తుము నిక్కముగను.

వా.అని యానతిచ్చిన యాచార్యచంద్రునకు రాజచంద్రుం డమూల్యంబు లగు కనకాంబరమాల్యంబులు ననర్ఘ్యంబులగు మణిభూషణంబులు సారఘన సారతాంబూలంబులు నమర్పించినఁ గైకొని యమ్మహామహాంధు నిందువే డుకతోడ సుముఖుండై సముఖంబునకు మరలి వచ్చి పన్నమీఁద మన్నారు దాసునితో నేమనుచున్నారు.

కేదారగౌళ - ఆదితాళము - ద.

ఫలియించె నీకోర్కి చెలువమన్ననికృప। నెలమిపురోహితుల నిటకు రప్పింపు.

వా.అనిన విని మనుజేశ్వరుండు శ్రీరాజగోపాలరథోత్సవంబు శేఖరించి యనంత రంబు హితులైనపురోహితులరప్పింప నచ్చటికి వారువచ్చిరఁట యెటువలెను.

ద - రేవగుప్తి - ఆదితాళము.

పట్టుకుళ్లాయలుపెట్టి పంచాంగములు చేతఁ। బట్టి పురోహితులు వచ్చిరా వేళ.

వా. ఇవ్విధంబున వచ్చిన పురోహితులం జూచి యాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులమాట—రారయాపురోహితులార! మీరు యీనగిరికి నూరుతరాల నుంచి తగులైనవారుగనుక ముహూర్తం గలవారు, అటుగనుక కనకాంబర మున్ను ముడుంగరాలలొట్టుకూడా నగరిము త్తైదువులచేత పండు పసపు బం గారు టెంకాయలు పూలు ఎక్కలాకులు మొదలైనశోభనద్రవ్యాలు బట్టిం చుకొని మేళతాళాలతో కూడా ఆరాజచంద్ర మహారాజాగారినగరికి పోయి కధూవరుల పేరింట సంతోషముగా పొంతనంబులు జూచి రేవుచంద్రతారా బలాలు గలిగిన శుభదినంబు గనక రాత్రి యిరవై అయిదవఘడియను సింహ లగ్నమందు వివాహముహూర్త మని తెలియంబలికి నిశ్చయతాంబూలం సేయించి రారయా.

వా. అనిన విని పురోహితులు కల్యాణఘటనప్రవీణులై సకలశోభనవైభవప్రచారంబు లాచరించి మగుడ వచ్చి యాచార్యపట్టభద్రునితో విన్నవింప నాచార్యు లేమని యానతిచ్చేరు.

ఆచార్యులమాట.—రారయా పురోహితులార మీరాక శుభాకరం బయ్యెగనక సంతోషమాయను. ముందర నాంద్యావాహనాది శుభాచారంబు లాచరింపరయా.

వా. అనిన విని హితులైన పురోహితులు ధీచాతుర్యంబు మెఱయ నాచార్యానుమతులై డెందంబున నానందంబు గందళింప నాందీదేవతావాహనంబు గావించి హృద్యతరవాద్యఘోషంబులు మేదురంబుగా నామేదినీవిభుని సాదరంబుగా వాటంబైన పెండ్లిపీఁటయం దుంచి ఫలతాంబూలంబుల వడిగ నొడినింప నత్తఱి ముత్తైదువలు వచ్చిరఁట యెటువలెను.

ద. అచ్యుత విజయరాఘవాధిపు పెండ్లికి, ముచ్చటలాడుచు ముత్తైదువలు వచ్చిరి.

వా. ఈసరణి వచ్చిన సువాసినులు సేసలు వెట్టి కొట్నంబులు వెట్టిరఁట యెటువలెను.

ద. సువ్విమన్నారుదాససువ్విరమ్యహర్మ్యవాస, సువ్విరుచిరముఖవిలాససువ్విసువ్వి
సువ్విచోళభూమిపాలసువ్విబుధజనవినుతశీల, సువ్వియువతిపాంచాలసువ్విసువ్వి
సువ్వి మన్మథాకార సువ్విసుకవిమందార, సువ్వి సారసుగుణహార సువ్వి సువ్వి.

వా. అంతట నంతఃపురకాంతలు మెచ్చుగా నచ్యుతవిజయరాఘవధరాపురందరునకు రంగుమీఱ మంగళస్నానంబు సేయింప నామహామహుండు వివాహసమయ సముచిత శృంగారంబు నుప్పొంగుచుఁ బూనెనఁట యెటువలెను.

కవివచనము ద్విపద.

మన్నారుదాసుండు మగువ లందిచ్చు, సన్నజాజి విరుల సరములు చుట్టి
సరులైన రతనాల జంటచే మెఱయు, బురుసారుమాల్గట్టి పొంగంబు మీఱ
నొప్పైన సిగమీఁద హొయలు గన్పట్ట, గొప్పముత్తియములకుచ్చు గీలించి
మంజాదులను మించు మగఱాలచేత, రంజిల్లునట్టి తురాయి ధరించెఁ
జెలువైన చెక్కులఁ జిగి దులకింపఁ, బొలుపొంద ముత్యాలముఱువులు పూని
సతులితలీలఁ గట్టాణిముత్తెములు, జతలు గూర్చిన పెద్దచౌకట్లు పెట్టి
గరిమఁ గెంపులదామకంబులకంట, సరములు గళమున సవరించె దెక్క
బుసుపాహిజారుపైఁ బొలుచుముత్యాల, నెఱజంట యఱచట్టు సీటుగాఁ దొడిగి
తులకించు నీరాజి దుప్పటి గట్టి, వలనొప్పు వజ్రాలసంకియుఁ దాల్చెఁ
గరమొప్పు నక్షత్రకంఠమాలికయు, సరిలేని జాతిపచ్చల చిల్కతాళి
మెఱుఁగైన కెంపుల మేల్పతకములు, నొఱపైన వజ్రాల యుత్తరిగలను

బంచరత్నమ్ముల బాహాపురులును, మించుమానికముల మెఱయుతాయెతులు
తాళులపచ్చలఁ దగుకడియములు, జీవరత్నంబుల చేసరంబులును [ములు
వెలయువజ్రాల హంవీరతాయతులు, పాలుపొందఁ జాలుకుకెంపులయుంగర
నెలకొను బిరుదు పెండెము మొదల్గాఁగఁ,గలుగుసొమ్ములుమేనఁ గైసేసెనపుడు.

వా. ఇవ్విధంబున సింగారించుక దేశికాగ్రణి యాశీర్వదించి యొసంగుబాసి
కంబు వాసిగా ధరించి దిగంతరనిరంతరిత భేరీమృదంగపటహ పణవముఱవథ
కాహళుడుక్కాదివాద్యవిశేష ఘోషంబులు పుండరీకభవాండ భాండం
బులునిండ నిశ్శ్రేణికాశ్రేణికల దేదీప్యమానంబు లగు దీపికావితానంబులును
సాంద్రతరజ్యోతు లగుచంద్రజ్యోతులు బాణవిద్యలు రాణింప నొప్పుగల
పూలచప్పరంబుక్రింద విజయరాఘవవట్టభద్రుండు భద్రగజంబు నెక్కి
వచ్చెనఁట యెటువలెను.

ముఖారిరాగము - ఆదితాళము - దరువు.

గజరాజంబు నెక్కి ఘనవైభవంబుమీఱ,విజయరాఘవేంద్రుండువీథిలోవచ్చె.

వా. ఈరీతి ధారుణీవరిణి యూరేఁగి వచ్చు సమయంబున రాజద్గుణసాంద్రుం
డగురాజచంద్రుండు తనయునుంగుతనయ యైన కాంతిమతికిఁ బెండ్లికూఁ
తురు సింగారంబు చేయించెనఁట యెటువలెను.

మంజరి. అంగనలావేళ నలకాంతిమతికి, మంగళస్నానంబు మమతఁ జేయించి
ఉవిదకుఁ బావట పాయలుగాఁదీర్చి, కోమలికిని బెండ్లికొప్పమరించి
బంగారుపూవులపావడమీఁద, రమణికిఁ గనకాంబరంబుఁ గట్టించి
రామకు ముత్యాల ఱవికయుఁ దొడిగి, కాంత నెన్నుదుటిపైఁ గస్తూరి దిద్ది
కలకంఠికన్నులఁగాటుక దీర్చి, పాలఁతిచెక్కున దృష్టిబొట్టును బెట్టి
జవ్వని వీనుల జవ్వాదియుంచి, కొమ్మనెమ్మేనఁ గుంకుమగంద మలఁది
సారిది పాపటబొట్టు సూర్యచంద్రులును,ముసువులు బవిరెలుము త్యాలకుచ్చు
కొప్పుబిళ్ల తురాయి గొప్పముక్కఱయుఁ, బంజాలకమ్మలు బన్నసరాలు
కంటసరుల్ ముద్దుకంటె తాళియును, నొంటిపైన కుతికంటు నుత్తరిగెలును
దండలు తాయితల్ తళుకుగాజులును, చేకట్లు కడియముల్ చేసరంబులును
పంచరత్నంబుల బటువుంగరములు, గంటలమొలనూలు గొలుసరములు
మురుపైన యొడ్డాణమును పందియలును, నాదిగాఁగల్గిన యాభరణములు
కాంతిమతికిని శృంగారించిరపుడు.

వా. ఈలాగున వాలుఁగంటికి లోలవిలోచనలు కైసేసి కళ్యాణమేదురం బైన
కళ్యాణవేదికకుఁ దోడితెచ్చిరఁట యెటువలెను.

ద. చెంతఁ గాంతలు నొల్వ సిగ్గు దళుకింపఁ గాఁ, గాంతిమతివచ్చెఁ గల్యాణవేదికకు

వా. అత్తఱి నశ్యోదరంబున ముత్యాలసేసలు చల్లుచు భాసురగుణసాంద్రుండగు రాజచంద్రుండు విజయరాఘవమహీంద్రు నెదురుకొనెనఁట యెటువలెను.

ద. ఎదురుసేసలు చల్లుచు నెలమి విజయరాఘవుని
ముదమునఁ దోడితెచ్చి ముదితతోఁగూడ
సదయుఁడై యలరాజచంద్ర భూపాలుండు
ఉదిరి పెండ్లిపీఁటపై నుంచె వేడుకను.

వా. ఈవిధంబున నావధూవరుల భద్రప్రదం బగుకాంచనభద్రపీఠంబున నుంచినయనంతరంబ హితమతులైన పురోహితులు వివాహసంకల్పంబు నడపించిరఁట యెటువలెను.

సంకల్పము. శుభే శోభనే ముహూర్తే అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమానే వ్యవహారే చాంద్రమానే శుభకృన్నామ సంవత్సరే ఉత్తరాయణే వసంతర్తౌ చైత్రమాసే శుక్లపక్షే అద్యపంచమ్యాం శుభతిథౌ గురువాసర యుక్తాయాం శుభనక్షత్ర శుభయోగ శుభకరణ యుక్తాయాం అస్యాం శ్రీరఘునాథభూపాల కుమారస్య అచ్యుత విజయరాఘవ భూపాలస్య ఉద్వాహాఖ్యం కర్మకరిష్యమాణ తదాదౌ వృద్ధ్యర్థం శుభార్థమభ్యుదయార్థంచ మహాజనైస్సహ పుణ్యాహవాచనం కరిష్యే.

తదేవలగ్నం సుదినంతదేవ తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి.
సుముహూర్తోస్త్విత్యనుగృహ్ణాంతు సుముహూర్తమస్తు సుప్రతిష్ఠితమస్తు.

వా. అని యీవిధాన దేవతాహ్వాన నాం ద్యగ్నిముఖ స్నాతకవ్రత పునః పుణ్యాహవాచన అంకురార్పణ కన్యావరణ మంగళాష్టక నవవస్త్రధారణ మంగసూత్రధారణ వివాహ ప్రధానహోమాది శుభకర్మంబు లాచరింపఁజేయించుసమయంబునఁ బురోహితుల కొకరికొకరికి సంవాదంబు నడచెనఁట యెటువలెను.

పురోహితుల మాటలు.

కొండుభట్లమాట—అవునోయి యల్లుసోమయాజులు నాగుతరాలనుంచి యీయింటికి తగువైన పురోహితుండ నే నుండంగా నీవెవ్వండి కొడకవు నా స్వాతంత్ర్యం కొంగుముడిరాక తీసుకపొయ్యేటట్టుగా. ౧

యల్లుసోమయాజులమాట—యేమోయి కొండుభట్లు మాతాతకు చవ్వప్పనాయనివారు పాంకెన సంభావన కట్టడ చేశివుండంగా నీవెవ్వండవు అపహరించుకపొయ్యేటట్టుగా మాయన్న కొడకవా. ౨

వోభళభట్లమాట — అవురా నరసంభట్టిగా నగరింటి సహస్రనామపూజకు సువర్ణపుష్పాలు గలవే అవల్లా అపహరించి బదులుగా మొలామూచేసిన పూలు తెచ్చివేస్తివే యిది నగరివారు వింటే అట్లాగే శేయించరా యిది యెంత లేదని కనిపించుకాకవుంటే నీవాడనా మరి. ౩

నరసంభట్లమాట—వోరి వోభళభట్టిగా నగరింటి దానధర్మాలల్లా తవావ్యర్థం మమావ్యర్థం అంచున్ను యిరుజీవి యెరుంగకుండా అంతా అంటించుకోని కాదనిపించుక పోయినవార్ని వినవా వెనకటికి, నీవైనా బుద్ధికలిగి వుండరా. ౪

మధ్యస్థం మరొక పురోహితుని మాట—వోయి వుండరోయి యిషబడి అషబడి యిటువంటిమాటలు నగరబడినాయనా అందరికి బహుశ్రేయస్సు వచ్చీనే। నగర వచ్చిన ఆదాయమల్లా సరిగా పంచుక తీసుకుందామోయి మనలో మనమేనా కొట్లాట। యింతట చాలించరోయి ౫.

వా. ఆసమయంబున ముత్తైదువలు జాత్యనుగుణముగా మాట లాడిరట యెటు వలెను.

రంగావొర్ఝుల తిమ్మక్కమాట—యేమో ప్రోలుభట్ల యల్లమ్మ నగరింటి పెండ్లి నాడయినా వొకవక్కబ్రద్ద వేసుకొని నమలరా దమవో ౧.

యల్లమ్మమాట—అవునషే రంగావొర్ఝులతిమ్మక్క, నాకు వక్కబ్రద్దా వొకటి కొదవా చాలుదాలు నిన్నమావారు మక్కరారం సంతలో పిండికూరకం చున్ను గానుగబిండి దెచ్చిరి పెండ్లివందిట్లో నోరు మెదలించవలెనంచున్ను యింత దెచ్చుక తించునా నింతే ౨.

తిమ్మక్కమాట—ఔ పొరుగింటి తిమ్మావధానిపెండ్లాం వీరమ్మ పాటలు బాడుచున్నది. అంటుకొని నీవున్ను పాడ్రాదమవో ౩.

యల్లమ్మమాట—యిదేందో నీవు నాగవసానివై పెద్దతనం చేమక వుండేదానవున్ను కడమవారు పాటలు బాడే వారున్నా ౪.

తిమ్మక్కమాట—వోకమ్మా మాయింటి ఆయన యెందుకో యెవషో యేవేళా రమ్మంచున్నారు. నాకు పాటలు బాడేటందుకున్ను ప్రొద్దు వున్న దషే, మాపుట్నింటిలో వుండేప్పుడు కొండవీటి సర్వమచేత వదినుడుగులు నేర్చుకొంటి పాడుదునో అంటే శిగ్గవుచున్నది, యిక్కడంతా మొగవారే వున్నారు. నీవు ధవళమెత్తు నేనుంగూడా పాడేగాని ౫.

వా. అనిన విని ధవళంబు పాడిరట యెటువలెను.

ధవళం—జయజయ తంజపురవాసా, జయజయ మంజుళహాస
జయజయ మదనవిలాస, జయజయ మన్నారుదాస ॥ ౧ ॥
జయజయ సుజనవిధేయ, జయజయ సమరగాంగేయ

జయజయ దానరాధేయ, జయజయ దక్షిణరాయ ॥ ౨ ॥
జయజయ రఘునాథసంభవ, జయజయ విక్రమభార్గవ
జయజయ విజయవైభవ, జయజయ విజయరాఘవ ॥ 3 ॥

వా. తదనంతరంబ శోభనంబులు పాడిరంట యెటులనెను.

శోభనము—చోళాధినాథునకు శుభకీర్తిసనాథునకు
బాలార్క తేజునకు భామామనోజునకు ॥ ౧ ॥
కనకాచలధీరునకు కవిజనమందారునకు
మనసిజవిలాసునకు మన్నారుదాసునకు ॥ ౨ ॥
భుజవిక్రమసాంద్రునకు భోగదేవేంద్రునకు
విజయబలోపేంద్రునకు విజయరాఘవేంద్రునకు ॥ 3 ॥

వా. ఇవ్విధంబున సర్వభూవరులకు గుణగౌరవంబు మెఱయ శుభగుణుండును, వాచాలకులైన యాచార్యపురుషులును బ్రహ్మవిద్యావిదులైన యాజ్ఞికజనులును తంత్రవిధాననిపుణులైన మంత్రిప్రవీణులును మోదసంపన్నులైన సర్వబంధువులును ననన్యసామాన్యులైన సన్నుతరాజన్యులును అసమాన శూరులైన హాసమువారును నత్యాదరంబున ముత్యాలసేసలిడ సమ్మాన్యులైన విద్వజ్జనులును, చాతురిమీఱ హేతువాదంబులు సేయ సరసీరుహసనభరులైన కవివర్యులు హృద్యానవద్యనిరవద్యపద్యంబులు ప్రసంగింప గాయనగాయనీజనులు వీనులవిందుగా గానంపుసోన గురియింప నటవేటవీతమాన్య విదూషకవందిమాగధ వైతాళికబృందంబు లందందంబుగా నభినందింప రంగారు సంగీతమేళంబు సేయ దుందుభిధ్వనులచే బ్రతిధ్వనులు మెఱయ సువాసినీజను లాశీర్వదించి యభిరతిచేత నారతు లిచ్చుసమయంబున హితులైన పురోహితులు వివాహశేషహోమంబులు శేఖరించువేళ గులక్రమాగత శుభాచారానుకూలంబుగా బాలునకు లీలగా బాలలు జోలలు పాడిరంట యెటులనెను.

జోజోజో రాజగోపాల, జోజోజో జనశిశుపాల, జోజోజో గుణశిశుపాల జోజోజో ....మాపాల ॥ ౧ ॥

జోజోజో బాణాసురారి, జోజోజో చాణూరవైరి, జోజోజో వేణుగానానుకారి, జోజోజో శోణపద్మావిహారి ॥ ౨ ॥

జోజోజో గోపికాజార, జోజోజో నవనీతచోర, జోజోజో జగదాధార, జోజోజో నందకుమార ॥ 3 ॥

జోజోజో రమణీయశీల, జోజోజో సత్యభామావిలోల, జోజోజో యమునవనలీల, జోజోజో యదువంశబాల ॥ ౪ ॥

జోజోజో మహితానుభావ, జోజోజో యతులప్రభావ, జోజోజో సత్త్వగుణస్వభావ, జోజోజో మన్నారుదేవ ॥౫॥

వా. తదనంతరంబ ముదం బంకురింప నామదనమోహనాకారుండగు మన్నారుదాసధీరుండు, ఆనగర దొరలతో విందారగింప గారనంబున నారాజచంద్ర మహీంద్రుండు చోళభూతలనేత యైనజామాతకుఁ దనయునుంగుఁగూఁతునకు నిస్తులవస్తువాహనాభరణంబు లరణంబుగా నిచ్చెనఁట యెటువలెను.

కవివచనము.

సీ. రాజచంద్రవిభుండు రతనాలకడియముల్ కడునించు ముత్తేల కంటసరులు
ఘనమైనచౌకట్లు కంఠమాలికయును వెలయెచ్చు చుఱుకు కెంపులతురాయి
పలకవజ్రంబులు బాగైనపదకంబు చెలువైన పచ్చలచిలుకతాళి
పగడంపు పిడివంకి బలవైరివజ్రమ న్పేరు గల్గినయట్టి పెద్దకత్తి
ప్రబలు నైరావతము మించు భద్రకరులు, నఖిలలక్షణయుతజననాశ్వములును
హేమగిరి నైనఁ దృణముగా నిచ్చునట్టి, యల్లునకునిచ్చె నప్పుడు హార్ద్రమునను.

సీ. వెలలేని తోడవులు వింత లౌ కోకలు అవికలు పానస్త్రంగుమీఱు
రతనాలమంచముల్ రాణించు పఱుపులు చెలువైన యొరగులు తలగడలును
బాగుమీఱినయట్టి బంగారుబొమ్మలు పంచవన్నెచిలుకపంజరములు
కస్తూరిపిణెలు గంధంపుమ్రాఁకులు జవ్వాజిపిల్లులు జాలివీఁటఁ
జెలులు దాదులు మఱియుదాసీజనంబుఁ, బరఁగఁగా నిచ్చెఁ దనముద్దుపట్టికపుడు
ఘనతిచేఁ బదిలక్షలగ్రామములును, బసపునకు.... నెంతియుఁ బ్రాభవమున.

వా. ఆరీతి నారాజచంద్రక్షితిపతి ప్రతిలేని శతక్రతు శ్రీనివాసతాతయాచార్యులవారి సపారధనంబుల బహూకరించి భావంబు చెలంగ విద్వత్సంభావనలు సేయుసమయంబున నగ్రసంభావనకు విద్వత్కవులకుఁ బరస్పర సంవాదంబు నడచెనఁట యెటువలెను.

మల్లుభట్లమాట — యేమిరా కృష్ణంభట్టిగ, అగ్రస్థానానికి నే యోగ్యుండనై వుండంగా నాముందర యెమువలె గూర్చుందువురా వజ్రశుంఠవు. ౧

కృష్ణంభట్లమాట — అదేమిరా మల్లుభట్టిగ కామదేవుండు వచ్చినప్పుడు "సంఖ్యే సంఖ్యే శంఖభంగప్రసంగః" అనిపించి సంకులు పెంకులు జేశినవాండను నేనుండంగా నీకు అగ్రసంభావన నలదా మరి. ౨

వల్లకిచెరి యల్లంభట్లమాట — అదేమిరా తిప్పాభట్టిగా మరస్తివా నేరెల్లయస్థానధానిని వర్ణక్రమములో తప్పుబట్టి ప్రాతిశాఖ్యలక్షణం తప్పనని చెంపగొట్టితిమే। అటువంటి యోగ్యుండు నీదృష్టికి చాలకపోయెనా। యిదిగోరా

అగ్రసంభావనకు పాత్రము। యిదిగో ముడివేస్తిరా యెవండైనా యెత్తు
మను చూతాముగాని. 3

తిప్పాభట్లమాట — వారి పల్లకిచెరి యల్లంభట్టిగ పెదనాయనవారి సముఖాన
మీామాంసయందు ప్రసంగం వచ్చినప్పుడు అరుణాధికరణానకు పూర్వపక్ష
సిద్ధాంతాలు యెరుంగలేక పోతివే ప్రపంచమిథ్యాత్వం ఖండించినపుడు
యీానో రెండు బోయరా యిప్పు డేమాయ శబ్దతర్క మీామాంసాలయందు
ప్రసంగం శేయుదాముగా నీగుట్టు బయలుశేశేను. ౪

వా.అని సంవాదము చేయువిద్వాంసులకుఁ జోళ్లు సరిపెణలుఁ గుంచె
శాళ్లాంజులు పసిడిమొలహరులు మొదలైన బహుమానములు చేసి యథో
చితంబుగాఁ బ్రధానమంత్రిదళకర్తల ననువర్తించిన యనంతరంబ తనముద్దు
పట్టి కేమని బుద్ధులు దెలుపుచున్నాఁడు.

రాజచంద్రుఁడు చదివే పద్యాలు.

క. అక్కా దగ్గఱ రమ్మని, యక్కునఁ జేర్చుకొని చాల హర్షము మదిలో
నెక్కొనఁగ శిరసు మూర్కొని, చక్కని తనపట్టిఁజూచి జనకుం డనియెన్

సీ. ప్రేమతో నినుఁ బిల్చి ప్రియుఁ డాసంగక నీవె వివరించి మున్నుగా వేఁడకమ్మ
బహుమానముగఁ బిల్చి పతి నీకొసంగినఁ గొంచె మంచును నీవె కొసరకమ్మ
నెనరుతో రమణుండు నినుఁ బిల్వఁ బంపిన నేయెడలను జాగు సేయకమ్మ
ప్రాణవల్లభుఁడు నిద్రావింపకయ మున్న బలిమిదగ్గఱఁ బోయి నిలువుమమ్మ
భర్త లాలించె నని హెచ్చి పలుకకమ్మ, మగనిమాటలకును మాఱుమలయకమ్మ
ప్రాణనాయకు మతమె చేపట్టవమ్మ, విభుఁడు దైవంబటంచు భావింపవమ్మ.

వా. అని యీావిధాన బోధించి ధన్యతరయైన కన్యకామణి నాచార్యశిఖామణి
చే నొప్పగించెనఁట యెటువలెను.

ద. బిలాహరి. ఆచార్య నిను నమ్మి యాత్మజ నిచ్చితి,
నీచిన్నపడుచు గోల యేమియుఁ దెలియదు ॥ ౧ ॥
వేమాఱునీతోడ విన్నవించెదనయ్య,
ప్రేమతో నేలుమని ప్రియతనయునికిఁ దెలుపు ॥ ౨ ॥
ఏపుమీాఱంగ పవతు లిందఱిలోన,
నాపట్టిఁ జేపట్టి నడవు మనవయ్య ॥ 3 ॥
బహుతపంబులుసేసి భామనుగంటిని,
మహిమతో నేలు మని మన్నారుదాసునకుఁ దెల్పు ॥ ౪ ॥

వా.అతిరున నాతంజావురాధినాథునిచేఁ దనకూఁతురి నప్పగించె నఁట యెటు
వలెను.

ముఖారిరాగము - ఆది - దరువు.

విజయరాఘవేంద్రా నావిన్నపమువినవయ్య, ప్రజలెంచనే జేయుభాగ్యంబుకతన॥
అల్లుండవైతి వీవందఱుఁ గొనియాడ, నెల్లరాజులలోన నే ధన్యుండనైతి ॥ ౨ ॥
మనుమనే నాఁకీనమందెమేలైమునఁ, గిమలాక్షి చెల్లుబడిగా నుండునెపుడు ॥ ౩ ॥
నేర్పునేరములెల్లనీవె సైరింపుచు, నోర్పుతో నేలుకోవోయయ్య మాసుతను ॥ ౪ ॥

వా. అని తేజంబు మీఱఁ రాజచంద్రమహారాజు హెచ్చుగా నచ్చెరువిజయరాఘవసార్వభౌముని నుచితంబుగా నుపచరించి యావధూవరుల భావంబు రంజిల్ల రక్షాబ్దనాంబికా రాజగోపాలికుల సేవింపఁ జేయించి తంజాపురప్రవేశంబు చేయింప నాకాంతిమతీవిజయరాఘవేంద్రులు జోడుగూడి నటించిరంట యెటువలెను.

కళ్యా. ణి - ఆది - ద.

కాంతిమతినిం జోడుగూడి ఘనుండు విజయరాఘవుండు, సంతసంబున నటియించె సభవారుపొగడ.

వా. తనసంతోషంబు ముదం బంకురింప నెంతయు సంతసంబునఁ గాంతిమతి తన చాతుర్యంబు పొదలఁ బదకేళిక వినుపించెనంట యెటువలెను.

ఘంటారవము - విజయభూషణము.

నలువునిలువలేరా చెలువమన్నారుదాసధీర, అలరువిల్తునిబారి సైరింప॥గ॥పల్లవి.
ఏలుకోరా మ్రొక్కేరా, చాలదయదాసరా, సామి విజయరాఘవ ॥ ౨ ॥
దక్కితి నిపుడు నీకుఁ దమి దాఁపనేలరా, పుక్కిటి విడెమిచ్చి బుజ్జగింపుచు నన్ను, అక్కునఁ గదియించి యాదరింపుచుఁ బ్రేమఁ। జక్కని మన్నరుదాస ........నీవేళ ॥ ౩ ॥ ఏలుకోరా.

కవివచనము.

సీ. భాసిల్లు రాజగోపాలవిలాసంబునందు సువర్ణసింహాసనమున
నాకాంతిమతి మొదలైన ప్రియాంగనల్ గోరి యిర్వంకలఁ గొలువుసేయఁ
బొలుపొందఁ గొలువుండి పుత్త్రులు పౌత్త్రులు తామరతంపరై దండఁవనర
నలశ్రీనివాసతాతాచార్యవర్యుండు నవనప్రసంగముల్ సారె సేయ
సకలతారావృతుం డైనచంద్రుఁ డనఁగ, విశదనిజకీర్తిచంద్రికల్ దిశల వెలయ
విజయరాఘవమేదినీవిభువరుండు, చెలఁగుచున్నాఁడు శోభనశ్రీలు వెలయ.

భరతవాక్యము.

అని యివ్విధంబున రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమాన సారసారస్వతధురీణయు విచిత్రతరపత్త్రికాశతలిఖిత వాచికార్థావగాహనప్రవీణయుఁ దత్ప్రతిపత్త్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు శృంగారరసతరంగితపద

కనిత్వమహనీయమతిస్ఫూర్తియు, నతులితాష్టభాషాకవితాసర్వంకష మనీషా విశేషశారదయును రాజనీతివిద్యావిశారదయును విజయరాఘవమహీపాల విరచిత కనకాభిషేకయు విద్వత్కవిజనస్తవనీయవివేకయు మన్నారుదాసవిలాసోపాపరిణయమహాప్రబంధనిబంధనకృతలక్షణయు, మహనీయరామాయణభాగవత భారతకథాసంగ్రహణవిచక్షణయు, పసపులేటి వేంకటాద్రిబహుజన్మతపఃఫలంబును మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును గంగద్గుణకదంబయు నగురంగాజమ్మ రచియించిన మన్నారుదాసవిలాసంబను మహానాటకరాజంబునకుఁ గథానాయకుండును, దనప్రాణనాయకుండు నైన యచ్యుతవిజయరాఘవనాయకు హేమాబ్జనాయికారాజగోపాల! - - - - సమృద్ధియు నైశ్వర్యాభివృద్ధియు సర్వశాత్రవనివృత్తియు సకలసామ్రాజ్యప్రాప్తియుఁ గలుగ లాలించిపాలింపు.

సంపూర్ణము.

# పరిషత్కార్యాలయమున వెలకుదొరకు గ్రంథములు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | విప్రనారాయణచరిత్రము—చదలువాడ మల్లయకవి రు | 0 | 8 | 0 |
| 2 | కవిజనాశ్రయము—వేములవాడ భీమకవి ...... | 0 | 10 | 0 |
| 3 | చంపూరామాయణము—ఋగ్వేదికవి వేంకటాచలపతికవి | 1 | 0 | 0 |
| 4 | నీతిసీసపద్యశతకము—తాళ్లపాక పెదతిరుమలార్యుఁడు | 0 | 2 | 0 |
| 5 | జ్యోతిశ్శాస్త్రసారము—శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు బి ఏ. యల్. టి ...... | 0 | 8 | 0 |
| 6 | జ్ఞానప్రసూనాంబికాశతకము—శిష్టు సర్వశాస్త్రికవి...... | 0 | 2 | 0 |
| 7 | సర్వేశ్వరశతకము—యథావాక్కుల అన్నమయ్యగారు | 0 | 8 | 0 |
| 8 | యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము—జ. రామయ్య పంతులు గారు, బి ఏ, బి. ఎల్. ...... | 0 | 8 | 0 |
| 9 | కావ్యాలంకారచూడామణి—విన్నకోట పెద్దయకవి | 0 | 8 | 0 |
| 10 | చంద్రభానుచరిత్రము—తరిగొప్పుల మల్లనకవి ...... | 1 | 0 | 0 |
| 11 | అకారాద్యముద్రిత గ్రంథసూచిక ...... | 0 | 8 | 0 |
| 12 | ప్రాకృతభాషోత్పత్తి—శ్రీమాన్ మడేపల్లి వేంకటరమణాచార్యులుగారు ...... ...... | 0 | 12 | 0 |
| 13 | శివతత్త్వసారము—మల్లికార్జున పండితారాధ్యులు | 0 | 12 | 0 |
| 14 | Defence of Literary Telugu జయంతి రామయ్య పంతులుగారు బి ఏ, బి. ఎల్. ...... | 0 | 8 | 0 |
| 15 | శివరాత్రిమాహాత్మ్యము—శ్రీనాథమహాకవి ...... | 0 | 12 | 0 |
| 16 | ఆంధ్రభాషావిభాగము—శ్రీమాన్ మడేపల్లి వేంకటరమణాచార్యులుగారు ...... ...... | 0 | 8 | 0 |
| 17 | ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికకు చందా సం॥ కు ...... | 3 | 0 | 0 |
| 18 | Drawidian Lexicography ... ... | 0 | 4 | 0 |
| 19 | ప్రహసనరంగములు—క్రొత్తపల్లి సూర్యరావు ...... | 0 | 8 | 0 |
| 20 | నారసింహపురాణము ఉత్తరభాగము—హరిభట్టు...... | 1 | 0 | 0 |
| 21 | మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ. ...... | 0 | 8 | 0 |

సుజనరంజనీ ముద్రాక్షరశాల, కాకినాడ.